GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

చందాలు:
సంవత్సరమునకు రు. 25- 0-0
అర్ధ " 13- 0-0
మూడుమాసాలకు 6-12-0

సంపుటము 10
సంచిక 34
పేజీలు 6
విడిప్రతిక 0 1-6

హైదరాబాద్ 10 - 2 - 1957 ఆదివారము

తెలంగాణా జాతీయ దినపత్రిక

# గోలకొండపత్రిక

Estd 1925 Reg H 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరావు ఎం. ఏ.

10-2-57
100617

కుష్ఠు & బొల్లి

మా ఔషధములు ఇండియాలోనేగాక సింహళము, బర్మా, టాంగనీక (ఆఫ్రికా) మొదలగు తదితర దేశములందు ప్రఖ్యాతి గాంచినవి. వేలాది రోగుల నుద్ధరించిన దేశీయ మొదటి కంపెనీ నేలవో, నేట్లాన ఉచితము.

రెడ్డి అండ్ కో; (రిజిస్టర్డు) స్థాపితము: 1920
బ్రాంచి ఆఫీసు 3560 కింగ్సువే సికింద్రాబాదు.
H. O. గోపాలపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

## ప్రజాశక్తి విజయమే దేశప్రగతికి మూలం

### అందుకు కారణభూతమైన కాంగ్రెస్‌ను గెలిపించండని కృష్ణమాచారి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 9

భవిష్యత్తులో జాతి సంక్షేమాన్ని తీర్చి దిద్దగల స్వీయ సంకల్ప వర్గ ప్రజాశక్తి విజయవంతంగా అవతరించడానికై తరిగి కాంగ్రెసును అధికారంలోకి తేవాలి. కాగా కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటువేయండి అని విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీ జూలను పాలలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ కొత్త రఘురామయ్య ఎం. పి. అధ్యక్షత వహించారు.

మూడవ సంవత్సర ప్రణాళికాంతానికి దేశంలో నిరుద్యోగ సమస్య కన్పించదనీ జాతి పైభాగా దేశంగా ప్రకటించుకగల స్థితికి రాగలదనీ శ్రీ కృష్ణమాచారి అన్నారు. కమ్యూనిస్టులు మున్నగువారు కాంగ్రెస్ అంటే అమెరికా ఇండియాయిజాన్ని అనుసరిస్తున్నదనీ, కాంగ్రెస్ వెనుక స్వామీలు విప్పులు ఉన్నారనీ ఆరోపించేందుకు అవకాశం లేకుండేదు. ఈ ఆరోపణలు సమాజంలో పాతుకుపోయిన అర్థిక శేషాల ఆధారంగా వాడు చేయగలుగుతున్నారు. క్రమంగా శేషాలను తొలగించడానికి కాంగ్రెసు కృషి చేస్తున్నదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

స్వీయ ప్రణాళిక దేశమును పారిశ్రామికీకరించడానికి పెట్టబడింది దేశవనరులను దృష్టిలో ఉంచుకొని ప్రజా సహకార సహకారాలమీద విశ్వాసముంది ప్రణాళిక తయారు చేయబడింది గాని దేశంలో పంచత్రిని ఆలోచించి రాదుఅనుకూడా శ్రీ కృష్ణమాచారి తెలిపారు. కాగా ప్రణాళిక ప్రజా సహకారం సహకారం అత్యవసరమని అయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో గలనదుల నీటి వనరులను వినియోగించుకొని పారిశ్రామికంగా రాష్ట్రం ఎంతో ముందడుగు వేసే వీలున్నదంటూ అయన ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తయారుచేసిన స్వీయ ప్రణాళిక విజయవంతంగా అమలుజరుగడం అవసరమన్నారు. కాబట్టి ఆ దిశగా పాలకులు కాంగ్రెసు అభ్యర్థుల్ని గెలిపించి ప్రణాళిక విజయానికి తోడ్పాటు కావలసిందిగా కృష్ణ మాచారి కోరారు.

అయన ఇర్కుదనుండి నుంటూరు వెళ్ళారు.

ప్రస్తుత పంచవర్ష ప్రణాళికా కాలములో భారత దేశం కాటు వనరులను వినియోగించి స్వీయ ప్రణాళిక కాలములో అశించిన ఫలితాలను ఒక్క ఆహారరంగంలోనే కాక పారిశ్రామికరంగంలోకూడా పొందవచ్చునని ఆశాభావాన్ని వెలిబుచ్చిన కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ప్రకటనలు పత్రికలలో కూడా మాట్లాడుతూ తెలిపారు.

ఒక్క పదిసంవత్సరాలకాలంలో భారత ప్రభుత్వం అశించిన అశయాలను సాధించగలదనడంలో సందేహం లేదు. విప్లవానంతరం 40 సంవత్సరాల కాలపరిమితిలో తమ దేశంలో అశించిన లక్ష్యము సు పొందలేదని చేదన రష్యా వాసులే ఉన్నప్పుడు మనకు 10 సంవత్సరాలగడువు చాలదని అభిప్రాయపడుతూ కాలాలదని శ్రీ కృష్ణమాచారి వ్యక్తపరిచారు.

(ఎ. ఎన్. ఎస్)

## కొత్తూరి సీతయ్య గారిని గెలిపించండి

### చిక్కడిపల్లి హోటల్ల వెల్ ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 7

స్థానిక హోటల్ల వెల్ ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎ. అచారు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు సంస్థ స్వరాజ్యాన్ని సాధించి, గత పాతిక్కేండ్ల లో, సోషలిస్టు రాజ్య సంస్థాపనకై, సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక రంగాలలో ఎంతో ముందంజ వేసిందనియు పారిశ్రామికీకరణ కాసన సభ ఆలో రిజర్వేషన్, ఉద్యోగాలలో ప్రథమ స్థానం- తదుపరి కాంగ్రెసులకు పాలనాధికారమనగా ప్రజాధిక్యతతో కాలాల విద్య లకై ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేసిందనియు, పరిశ్రమలు 'సిద్ధపర్చిందనియు ఉద్యోగాలు అడిగి. అభ్యర్థులు శ్రీ అచారు మున్నగువారు లకు, వైద్యులకు యింకా యితర ఉపస్థానాల ఉపవిషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యం వహించి కాంగ్రెస్ ఎన్నికలలో గెలిపించాలన్నారు. శ్రీ కొత్తూరి సీతయ్యగారి దేశసేవా పరిచిన అయన వర్ణించారు. శ్రీ యం. కె- శ్యాకరాజు, శ్రీ సి. వి. అడ్వోకేట్, శ్రీ యం. ఆర్. వెంకట స్వామి, శ్రీ కె. ఎ. అబ్దీన్ గారలు కూడా అభ్యర్థిని సమర్థించారు.

## ప్రజా పార్టీ గుర్తింపు

### "ఉదయ సూర్యుని" చిహ్నం కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 9

ఎన్నికల కమిషన్ ప్రజా పార్టీని ఆంధ్ర ప్రదేశ్‌లోగల రాష్ట్ర స్థాయి పార్టీగా గుర్తించి "ఉదయిస్తున్న సూర్యుడు" చిహ్నాన్ని కేటాయించింది.

ఈ పార్టీ తరఫున రాష్ట్ర ఎన్నికలలో 22 మంది అభ్యర్థులు నిలుస్తున్నారు.

ఇటీవలి వరకు ఈ పార్టీ కాంగ్రెస్‌లో భాగంగానే ఉంది.

## మున్నూరు కాపు యువకమండలి కన్వెన్షన్

హైదరాబాదు, ఫిబ్రవరి 9

మున్నూరు కాపు యువక మండలి కన్వెన్షన్ ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం బషీరుబాగ్ ప్రకాశం స్కూల్ లో జరుగనుంది.

## మరో విజయం

### మధ్యప్రదేశ్‌లో పోటీలేని ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

మధ్యప్రదేశ్ శాసనసభకు జబల్‌పూర్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పరమానంద్ మోహన్‌లాల్ పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు నేడు కేంద్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయానికి వార్త చేరింది. అయనకు ప్రతిపక్షాలు ఉన్న ఒకేఒక్క స్వతంత్రుడు ఉపసంహరించుకున్నారు.

ఇది మధ్యప్రదేశ్ శాసన సభకు మూడోవిజయం. దేశంమొత్తంమీద ఇలా పోటీలేకుండా ఎన్నికైన 36వ స్థానం.

## నగర నియోజక వర్గాలలో కాంగ్రెస్ ప్రచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

7వ తేదీ సాయంత్రం హిందీ నగర్‌లో నగర ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎస్. పి. వైస్వాల్ ఒక సూచన సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాదులు తమ విభేదాలు విస్మరించుకోవాలని కోరినారు.

ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో శ్రీయుతులు గోపాలరావు ఎర్రోటే, వినాయకరావు విద్యాలంకార్, సత్యనారాయణ శాస్త్రి కేశవ ప్రసాద్ మిశ్రా గారలు ప్రసంగించారు.

నగర ఎన్నికల కమిటీ చైర్మెన్ పండిత్ నరేంద్రజీ మల్లేల్లి కాశ్వాన్ సాహులాల్ సర్వాజ, సైదాబాద్ లందు 'సూర్య' సమావేశములు జరిపారు.

ఆనక నగర్‌లో శ్రీ విజయకరావు, పండిట్ నరేంద్రజీ గారలు మాట్లాడుతూ కామెడరూ స్వతంత్ర అభ్యర్థి వి. రామచందర్ రావును బలపరచడం లేదని అన్నారు.

పండిత్ మూడా కాచిగూడాలలో సూర్య మీటింగ్‌లు జరిగినవి. ముషీరాబాద్ నియోజక వర్గంలో మంత్రులు కె. వి. నరసింగరావు, డి. పంచయ్య పండిత్ నరేంద్రజీ, రామచేతనాయిత్ గారలు ప్రసంగించారు.

## అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించండి

### ప్రజలకు ఇందిరా గాంధి విజ్ఞప్తి

అలహాబాద్, ఫిబ్రవరి 9

కాంగ్రెస్‌తో చేతులు కలిపి ఈ ఎన్నికలందు అత్యధిక మెజారిటీతో దానిని గెలిపించవలసినదిగా శ్రీమతి ఇందిరాగాంధి ప్రజలను కోరినది.

శ్రీమతి గాంధి విశిష్టమైన కాంగ్రెస్ చరిత్రను మరువరాదని దేశానికి స్వాతంత్ర్యాన్ని ఆ పార్టీయే తెచ్చి నదని గ్రహించాలని ఇప్పుడు మనం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించవలసి ఉన్నదని వివరించారు. ప్రభుత్వం ఈ ఆశయ సాధనకే వివిధ పథకాల అమలు జరుపుతున్నది- పంచవర్ష ప్రణాళికల రూపొందిస్తున్నది- రెండవ పంచవర్ష ప్రణాళికను ఇప్పుడు అమలు జరుపుతున్నది-

ప్రజల సహాయ సహకారాలతో ఈ పథకాలను అమలుజరిచి విజయవంతం చేసిన దారిద్ర్యం నిరుద్యోగం అసమానత్వాలు దూరమై పోగలవు- ప్రజలకై చేపట్టబడుతున్న పథకాలు దేశాభివృద్ధికే గాని అన్యథా కాదని గమనించవలసి ఉన్నదని అన్నారు వీరు.



అభింభారత పారిశ్రామిక ప్రదర్శనంలోగల పోలీసు స్టాలు. స్టాలులో శిక్షకులకు డ్యూటీమీద ఉన్న అధికారులు పౌరులు, పౌరుల రోడ్డు ప్రయాణపు విధులను గురించి తెలియజెప్పుతున్న దృశ్యం.

## పరులకష్టంతో పైకి రావాలను కోరదు

### అప్పుడే లక్ష్యసాధన సులభమౌతుదంని గవర్నర్ త్రివేదీ హెచ్చరిక

వరంగల్, ఫిబ్రవరి 9

"ముక్తి పొందాలంటే మరణించడం అవసరం. నీముక్తికోసం మరొకర్ని మరణించమనిలాభం ఉండదు. అలాగే స్వయంగా తాను కష్టపడిన కన్నదే తాను అభివృద్ధి చెందడం సాధ్యం కాని మరొకరి కష్టం ద్వారా తాను పైకి రాదలచడం అక్రమం. ఈ సులభ సూత్రం గుర్తిస్తే మనం లక్ష్యాన్ని సాధించడం సులభమే" అని గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది గత సాయంత్రం యస్కూడ కళాశాల కార్యాలయంలో జరిగిన జిల్లా అభివృద్ధి కార్యాధికారుల సమావేశంలో చెప్పారు.

దేశం స్వరాజ్యమైన ప్రజలు ఎంతో ప్రయత్నంగా ప్రతివారూ సహకారితో పని చేయాలని అయన కోరారు-

వ్యవసాయ రంగంలో జరిగిన కృషిని అయన అభినందిస్తూ యింకా ఎంతో జరగవలసి ఉందనీ కొత్త ప్రయత్నాలతో ఫలం అవసరమనీ గవర్నర్ అన్నారు.

నిన్న ఉదయం అయన వరంగల్ కాలేజీ ఆడిటోరియాన్ని పశ్చిమ స్థానం జరిపి, వడ్డిరికాలనీని, ఆలీకనగర్‌ను పాకాల చెరువును సందర్శించారు తర్వాత చేనేత సంస్థను, గ్రామ పరిశ్రమాభివృద్ధి కేంద్రాన్ని కూడా గవర్నర్ పరిశీలించారు-

వరంగల్ జిల్లాలో గత రాత్రి గవర్నర్ గారవార్థం ఎం. పి.లు, ఎం- ఎల్- ఏలు, జిల్లా అధికారులు విందు జరిపారు-

గవర్నర్ త్రివేదీ తన వరంగల్ పర్యటన సందర్భంగా జాకారం, భూపాలపూర్ కాలనీలను సర్వాయి అత్యవసరం చిత్రాన్నేత్రాన్ని, సహకార భవన కేంద్రాన్ని కూడా చూశారు- మూలుగు, రామప్ప దేవాలయం, రామప్ప చెరువులను కూడా గవర్నర్ సందర్శించారు.

## పాకిస్తాన్‌కు యు. ఎస్. ఆర్థిక సహాయం

### త్వరలోనే వెల్లడి

కరాచి, ఫిబ్రవరి 9

ఈ సంవత్సరం జూన్ నుండి పారంభంకాబోయే ఆర్థిక సంవత్సరానికి పాకిస్తాన్‌కు యునైటెడ్ స్టేట్సు ఎంత ఆర్థిక సహాయాన్ని ఇవ్వగలదో త్వరలోనే ప్రకటించ బడగలదు.

ఈ సంవత్సరం యునైటెడ్ స్టేట్సునుండి తమకు ఎక్కువగానే సహాయం లభించ గలదని పాకిస్తాన్ ప్రభుత్వం ఆశిస్తున్నది. పాకిస్తాన్ మూడు నెలల క్రితమే యు- ఎస్- ప్రభుత్వానికి తమ ఆర్థిక అవసరాలేమిటో తెలిపినది.

## వైశ్య విద్యార్థి వసతి గృహము

### కీంకు స్థాపన మహోత్సవము

జనగాము, ఫిబ్రవరి 7

స్థానిక వైశ్య సంఘమువారి ఆధ్వర్యమున వైశ్య విద్యార్థి వసతి గృహము ఈ నెల మొదటి తేదీన జరిగినది. స్థానిక వర్తక ప్రముఖులు శ్రీ పెద్దా నారాయణప్పగారి కరకమలములచే వసతి గృహానికి శంకుస్థాపన చేయబడినది. అవరణమంతయు పత్రపు తోరణము లతోను రంగు రంగుల పతాకముల తోను బాగ్ విద్యుద్దీపాల యంత్రముల తోను చక్కగా అలంకరించబడినది. సుమారు వేయి మంది ఈ ఉత్సవములో పాల్గొనారు. ప్రత్యేకముగా విర్పరచిన మండపములో పరంగల కాపురస్తులు, సుప్రసిద్ధ న్యాయవాదులు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీ కె- లక్ష్మీనారాయణప్ప అధ్యక్షతగారి అధ్యక్షతన సభ జరిగినది. సభా ప్రారంభములో శ్రీ డి ఎల్- రాజుగారు ప్రార్థన పలికిరి. తదుపరి శ్రీ పెద్దినారాయణ, పాల్గొనారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్ష వెంకటరావు శాస్త్రి, ఎనిశెట్టి వీరయ్యగారు గార్లు ఉపన్యసించిరి. శ్రీ గుండ్లపల్లి కృష్ణమూర్తిగారు వైశ్య మహాసభయొక్క ముఖ్య ఉద్దేశ్యములలోగల విద్యార్థి వసతి గృహనిర్మాణమును అవరణలో పెట్టినందులకు స్థానిక వైశ్యసంఘమువారికి కృతజ్ఞతాదినము లర్పిస్తూ వైశ్య మహాసభయొక్క విజ్ఞప్తి పత్రమును పఠించిరి. స్థానిక వైశ్యసంఘ కార్యదర్శి శ్రీ చిలకాయాదగిరి గుప్తగారు వసతి గృహమునకై విరాళములిచ్చిన దాతలపేర్లు పఠించి, ఈ భవన నిర్మాణమునకై సంపూర్ణముగా సహకరించి ఉదారముగా విరాళము లొసగ వలయునని వైశ్య సోదరులను కోరుతూ విజ్ఞప్తి సమర్పించిరి- అనేక కార్యకర్తగారి వందనములతో సమావేశము ముగిసినది. అతిథులకు తేనీటి విందు నావించబడినది. గ్రామాంతరముల నుండి వచ్చిన సభ్యులకు భోజనము లేర్పాటు చేయబడినవి. శంకుస్థాపన మునకు ప్రత్యేకముగా చేయించిన కొండపాని సభాధ్యక్షులు వేలం చేయగా శ్రీ కర్నా వెంకటయ్య అండ్ కో వారు రూ॥ 316/- లకు కొనిరి.

వైశ్య విద్యార్థి వసతిగృహ నిర్మాణమునకు విరాళాలిచ్చినవారు. శ్రీ మూల అంజయ్యగారు రు- 1200 శ్రీ పెద్దినారాయణగారు రు-1200 పత్రా సత్తయ్యగారు రు- 1200 జడికం రాములయ్యగారి రాజలింగయ్యగారు రు- 1200 చీల రాజయ్యగారు రు- 1200 పత్రా నారాయణగారు రు- 1200 జడికం వెంకటయ్యగారు రు- 1200 అల్లాడి పంచయ్య (దేశ్యాల) గారు రు- 1200 అకుల వెంకటయ్య గారు రు- 1200 కొలిపాక రాజగారు

## ఎన్నికలసభలు భగ్నపరచడంకన్న కాన్సిస్టిట్లు కోల్పోవుటే మెరుగు

### ప్రజలు బాధ్యతలను గుర్తిస్తున్నట్లు హోంమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి వివరణ

హైదరాబాద్ ఫిబ్రవరి 9

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు మూడింటా ఐదు పార్లమెంటరీ నియోజక వర్గాలలో అరు నిలాల పర్యటన అనంతరం నగరానికి తిరిగి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ హోంమంత్రి శ్రీ కె. గోపాలరెడ్డి గారు ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలు అనుసరిస్తున్న మర్యాదాకర పద్ధతిని అభినందించారు-

ప్రజలే రాజకీయ పక్షాలకు అధినేతలంటూ అయిన సాధారణ ప్రజానీకానికి రాజకీయ విజ్ఞానాన్ని అందజేయడానికి ప్రయత్నిస్తున్న రాజకీయ పక్షాలు తమ ఎన్నికల ప్రచారాన్ని మర్యాదపూర్వకంగా కొనసాగించడం అవసరమనీ అభిప్రాయపడ్డ అయన ప్రస్తావించారు- ఎన్నికల ప్రచార సభలను చెదరగొట్టడంకంటే ఓటరుకు అయా పార్టీలవారు చెప్పదలచిన అంశాలను వివరించడం చేయడమన్న మాటే ఓటరుకు కర్తవ్యవిముఖుడుగా చేయడమే నన్న మాట అని శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

మూడు జిల్లాలలో హోంమంత్రి దాదాపు 40 సభలలో ప్రసంగించారు- సభలన్నీ ప్రశాంతంగా జరిగాయి- ఎవరూ ప్రశ్నలూ వేయలేదు, సభా కార్యక్రమాలకు భంగపరుచ ప్రయత్నించనూ లేదు-

ఇది ప్రజలు తమ బాధ్యతలను గుర్తించి నట్లు ఋజువు అవుతున్నదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు-

కాంగ్రెసువాదులుకూడా ప్రశాంతముగా ఎన్నికల ప్రచారం జరుపుకొనాలని కోరుతూ హోం మంత్రి ఎన్నికల సభలు చెదగొట్టబడడం కన్నా కొన్ని స్థానాలు కోల్పోవడం మంచిదేనని అభిప్రాయం వెల్లడించారు.

(ఎ-ఎన్-ఎస్)

## పాక్ బడ్జెట్ 6 1/2 కోట్లలోటు

### రక్షణ వ్యయం 80.87 కోట్లు

కరాచీ, ఫిబ్రవరి 9

నేడు పాక్ ఆర్థికమంత్రి అంగవలీ పాక్ శాసనసభలో అసెంబ్లీలో ప్రత్యేక ఇత్తిన బడ్జెట్ అంచనాలు ప్రకారం 1957- 58 పాకిస్థాన్ బడ్జెట్‌లో 6.44 కోట్ల లోటు కనిపిస్తున్నది-

కయ్యూరీ పాలనకు, మోటారు స్పిరిట్లు, డీసెల్ ఆయిల్, అనవసర వస్తువులు, సూలు, రేయన్ వస్త్రాలు, సిమెంటు సైకిల్ ప్లేట్లు, ట్యూబులు మీద పన్నులధికం చేయడానికి అధికారాయత్తగా అవసరమైన ఆదాయపు పన్ను అధికం చేయడానికి, విదేశాలకు వెళ్ళే వారికై కొత్తగా పన్ను విధించడానికి తలపెట్టబడింది.

ప్రస్తుత పంచవర్షపు రెండవ సంవత్సరపు 130 145 కోట్ల రెట్టు చేయగా అవసరమైన 129 58 కోట్లే కేటాయింపు 87 లక్షల లోటుతో కాగలదైంది.

రిపైజాడ్ అంచనాప్రకారం వచ్చేయేడాది ఖర్చుపద్దు 132 77 కోట్లు వచ్చేయేడాది రక్షణ శాఖ కింద ఖర్చు 80 87 కోట్లుగాని చూపబడింది.

ఇక పటుంబ నియంత్రణం కోసం 5 లక్షల కేటాయింపుతో-

## రివల్లీక్ క్లబ్‌లో కథాకళి నృత్య ప్రదర్శనము

మునుగోడు, ఫిబ్రవరి 9

రివల్లీక్ క్లబ్ వారి ఆధ్వర్యమున కథాకళి విలాసిని లలితకళాకారిణి నృత్య ప్రదర్శన 4 2 57 రాత్రి జరిగినది. ముఖ్యముగా శ్రీకృష్ణలీల మయూర నృత్యము. కర్షక నృత్యము ప్రేక్షకులను అనందపరచినవి. గానించినది

రు- 500 బుద్ధానందయ్యగారు రు- 300 పంచాయాదగిరిగారు రు- 250 మూరం నర్సయ్యగారు రు- 250 కొడిపాక్క బాల్లింగంగారు రు- 250 అల్లాపిరాయయ్యగారు రు- 200 గంగిశెట్టి నారాయణగారు రు-250 ఎర్రం విశ్వనాథంగారు రు- 200 అకుల లక్ష్మీ నారాయణగారు రు- 200 మొత్తం రు- 13250. భూమి దాన మొనరించినవారు: సుంకాలంతయ్య, 1200 చు॥ కి॥ పన్నీరు పంచయ్య, 600 చు॥ కి॥ కంటాలిపయ్య 600 చు॥ కి॥ పంజా యాదగిరి, 600 చు॥ కి॥ మూరం నర్సయ్య 6 0 చు॥ కి॥ మొత్తం 6 ప్లాట్లు 3600 చు॥ కి॥ అ॥

## మార్షల్ ఝుకోవ్

### బర్మా పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

సోవియట్ రక్షణమంత్రి మార్షల్ ఝుకోవ్ వచ్చేవారం బర్మాకు రావలసినదిగా ఆహ్వానం ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని అంగీకరించారు.

మార్షల్ ఝుకోవ్ ఫిబ్రవరి 10 నుండి 15వరకు బర్మా లో పర్యటిస్తారు.

### మూసీనదిలోనికి నీరు

హైదరాబాద్, ఫిబ్రవరి 9

జాతీయ అర్థికల నిపుణుల సమావేశం సందర్భంగా 1957 ఫిబ్రవరి 11 వ తేదీరాత్రి 7 గంటల మొదలు 1957 ఫిబ్రవరి 12 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు మూసీనది లోనికి హిమాయత్ సాగర్ నుంచి, ఉస్మాన్ సాగర్ నుంచి నీరు విడుదల జరుగుతుంది. కనుక అఫ్జల్‌గంజ్ వద్ద గల కాలాశిక కాలిబాట వంతెన పై 1957 ఫిబ్రవరి 11 వ తేదీ సాయంత్రమునుంచి నీరు నుంచేవరకు రాకపోకలు నిలిపివేయ బడుతాయి.

## అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం [1957]

నాట్య, కేశాలంకరణ, సౌందర్యపు పోటీలలో బహుమతులు పొందినవారి పట్టిక

| | | | | |
|---|---|---|---|---|
| 1 | శ్రీమతి మీనందా | ప్రథమ | అలుమతి | (వస్త్రాలంకరణ-దీపాలు) |
| 2 | " ఉమాశాలేశాత్ | రెండవ | " | " |
| 3 | " వంజారిఖాన్ | తృతీయ | " | " |
| 4 | మహారి కమలాలక్ష్మణాకలం | ప్రథమ | " | " |
| 5 | " మాలికాజాన్ నాజమద్దీన్ | ప్రథమ | " | ( " -మర్యాదకర్తా) |
| 6 | " సుల్తానాబేగం | ద్వితీయ | " | ( " -గంధాకర్తా) |
| 7 | " ఫ్రానికాయదా | ప్రథమ | " | ( " (పాన్) |
| 8 | శ్రీమతి రూపిణీదేవి | " | " | ( కేశ పుష్పాలంకరణ ) |
| 9 | మహారి శారదాపంతీకర్ | " | " | ( కేశాలంకరణ ) |
| 10 | " లలితాసింగ్ | " | (అర్హిస్తున్న) | ( " " ) |
| 11 | " సీమా | ద్వితీయ | " | ( " " ) |
| 12 | " పద్మావతి | కన్సొలేషన్ | " | ( కేశ పుష్పాలంకరణ ) |
| 13 | " రమాదేవి | ద్వితీయ | " | ( కేశాలంకరణ ) |
| 14 | " ఎ. వింజిల్ | " | " | ( " ) |
| 15 | " అశాజూర్లాంకర్ | కన్సొలేషన్ | బహు | ( కేశ పుష్పాలంకరణ ) |
| 16 | " సరోజసింగ్ | " | " | ( కేశాలంకరణ ) |
| 17 | " శాలిని | " | " | ( కేశ పుష్పాలంకరణ ) |
| 18 | " కరీమున్నిసా | " | " | ( " ) |
| 19 | " ఖాయిరున్నిసా | " | " | ( " ) |
| 20 | " నూరున్నిసాబేగం | ద్వితీయ | " | ( " ) |
| 21 | " సీతారెడ్డి | కన్సొలేషన్ | " | ( కేశాలంకరణ ) |
| 22 | " నసీం | " | " | ( " ) |
| 23 | " ఫ్లారెన్సు ఇజ్రేల్ | " | " | ( కేశ పుష్పాలంకరణ ) |
| 24 | " మీనాక్షేసా | ప్రథమ | " | ( పాదకర్మ - పోటీ ) |
| 25 | శ్రీమతి పర్వతుల్లా | ద్వితీయ | " | ( " ) |
| 26 | మహారి జుమ్మాఖాండక్ | తృతీయ | " | ( " ) |

శిశు ప్రదర్శనము

ఉత్తమశిశువు:

హామీదుల్లాఖాన్- నసీఅఖ్- అబ్దుల్లాఖాన్, మొదటిస్థానము: బహుమతులు

(1) హామీదుల్లాఖాన్-నసీఅఖ్-అబ్దుల్లాఖాన్ ప్రథమ
(2) శోభ- డాక్టర్ అఖ్- లాల ద్వితీయ
(3) పర్సింగరావు- నసీఅఖ్- నారాయణ్ తృతీయ

రెండోస్థానము:

(1) అబ్దుల్ఖయ్యూమ్- నసీఅఖ్- అబ్దుల్‌రజాక్ ప్రథమ
(2) డెవిడ్ అమోస్- " - ఇ.డబ్ల్యు అమోస్ ద్వితీయ
(3) రఫియుద్దీన్- " - మహ్మద్‌గౌసుద్దీన్ తృతీయ

మూడోస్థానము:

(1) ఫతిమాసుల్తానా-డాక్టర్ అఖ్-నాసర్‌సుల్తాన్ ప్రథమ
(2) జీలానీబాను " - అహ్మద్‌సుల్తాన్ ద్వితీయ
(3) తజాబ్ సాగర్-నసీఅఖ్-పోసాగర్ తృతీయ

నాలుగోస్థానము:

(1) మహ్మద్‌మీర్జా- నసీఅఖ్-మహమూద్ మీర్జా ప్రథమ
(2) కెడ్రీ ఎడ్వర్డ్- డాక్టర్ అఖ్- జె.డబ్ల్యు.ఎడ్వర్డ్ ద్వితీయ
(3) మీర్ మహమ్మద్ అలీ-నసీఅఖ్ మీర్ ఖాసిం అలీ తృతీయ

ఐదోస్థానము:

(1) ఫర్హత్ సుల్తానా- డాక్టర్ అఖ్- డా॥ యూసూఫ్ మీర్జా- ప్రథమ
(2) హాడీ- నసీఅఖ్- యూసఫ్‌యంగ్ ద్వితీయ
(3) ఫాహిద్— " -అతీక్ అహ్మద్‌ఖాన్ ద్వితీయ
(4) బూబీ— " - యూసఫ్‌యంగ్ తృతీయ

శ్రీమతి మనుంబి పేడీ శిశుప్రదర్శన పోటీ బహుమతులను తూచి తల్లులకు అభినందించిరి.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము.
హైదరాబాదు
ఆఖరి రోజు
ప్రదర్శనము.

## హల్లో ఫ్రెండ్స్

ఐదు నిమిషముల అవకాశమివ్వండి.

మీరు హైదరాబాద్ నగరములో నివసించుచున్నట్లయిన లేక ఆంధ్రప్రదేశ్ రాజధాని (హైదరాబాద్) దయచేసినట్లైతే ఒక పర్యాయము డా॥ యస్. ఎం. లుఖ్మాన్‌గారి పూర్తి వికరములలో ఆప్లోపకరమైన ఆప్టికల్ - షోరూమ్.

## జనతా ఆప్టిషన్స్

ను సందర్శించండి.

ఫోన్ నెం. 5141.

దీనికి గౌ॥ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖా మంత్రిగారి చే ప్రారంభోత్సవము జరుపబడినది.

నిజాంషాహి రోడ్ (అబిడ్స్ సర్కిల్ మోజంజాహి మార్కెట్ మధ్య న్యూ వసంత్ విహార్ లాడ్జ్ ఎదుట)

ప్రొప్రైటర్: డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్ (ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు)

మేనేజర్ వర్క్‌షాప్ మరియు షోరూమ్స్ హెడ్డాఫీసు

## జనతా ఆప్టిషన్స్

నిజాంషాహిరోడ్, ఫోన్ నెం. 5141, హైదరాబాదు

మరియు మాపాతషోరూమ్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ ఫోన్ నెం. 5277.

కు గూడా దయచేయగలరు



## పోయిన యౌవనము

మరల ఆరోగ్యము సంతరించి మరల తమ జీవితాన దయము పొందే యోగ్యత నంతా కి చు కొనుట కొరకు ప్రఖ్యాత డాక్టర్ చౌహాన్‌గారితో సంప్రదించుట.

డాక్టర్‌గారు తమ 40 ఏండ్ల అనుభవము చేత నేలకొలది నిరాశచెందిన యువకులను మరల జీవించుటకు ఉత్సాహపడగల్గునట్లు చేసిరి. ఈ సువర్ణావకాశము చే లాభము పొందండి.

స్త్రీ, పురుషులకు గల సమస్త రోగములను కూడ సమూలముగా కానుచేయగలరు.

సంప్రదింపు సమయములు: ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు-

(కుల్దీప్ మెడికల్ హాల్) కాంచన్‌పల్లి, బాగేఆమ్‌రోడ్, హైదరాబాద్-(ద)







కుక్షిళ నం॥ మూలు ఈ దళమి మ॥ 2 29 క్షుగ. తె. 5-1 మ. వ. 11-38 మొ॥ 1-9 వరకు. తిథి (10+11) ద్వయము. ఫిబ్రవరి 11 ఈ॥ ఏకాదశి సోమ వారము మ. 12-23 ఆర్ద్రా. తా॥ 2-59 మ. వ 12 42 మొ॥ 2-10 వరకు- సర్వేషాం ఫిష్మైకాదశి.

## భారత రాగము

1943లో నేను నెల్లూరు జైలులో వుండగా, ఒకనాడు జైలరు అడిగెను: 'మీ అవసరము లేమిటి?' ఒక మంగలి, తమిళం నేర్చే మనిషి- రెండూ అవసరమంటిని. జుత్తు పెరిగింది గనక ఆ పని మంగలితో తీరింది. కాని ఈ మనిషి తమిళనాడులో వ్యాపారముచేస్తాడాపని? తమిళము ఎందుకు ఈయన నేర్వడం? అని కొందరికి సంశయం కలిగింది. తమిళం నేర్చి దాని మాధుర్యాన్ని గ్రహించాను. నేడు తమిళనాడులో తమిళంలోనే వ్యవహారం, విద్యబోధన సాగుతున్నవి. శుభం మెవరి భాషలో వారు గానంచేయండి, కాని రాగం భారత రాగంగా వుండేట్లు చూడండి.

—వినోబా.


# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఫిబ్రవరి 10 ఆదివారము


## పాకిస్తాన్‌లో ప్రజాస్వామికము

పాకిస్తాన్ ప్రభుత్వానికి, పాకిస్తాన్ ప్రభుత్వ అధినేతలకు యీ మధ్య అకస్మాత్తుగా ఒక్కసారి ప్రజాస్వామిక పద్ధతులమీద, ప్రజాస్వామిక సాంప్రదాయాలమీద విపరీతమైన ప్రేమ పుట్టుకొని వచ్చినది. కాశ్మీరులో జనవాక్య నిర్ధారణ చేయించవలెనను నినాదాన్ని లేవదీసి పాకిస్తాన్ నాయకులు తామేమో ప్రజాస్వామిక రక్షణకు కంకణము గట్టుకొన్నట్లును, భారతప్రభుత్వము ప్రజాస్వామికమునకు వ్యతిరేకముగా వ్యవహరించుచున్నట్లును అసత్యమైన దుష్ప్రచారము గావించుచున్నారు. నిజానికి ప్రజాస్వామికానికి వ్యతిరేకముగా వ్యవహరించు చున్నది పాకిస్తాన్ ప్రభుత్వమే.

అసలు పాకిస్తాన్ ప్రభుత్వానికి ప్రజాస్వామికముయొక్క అర్థమైనను సరిగా తెలిసినట్లు కనపడదు. ఇప్పటికి పాకిస్తాన్ అవతరణజరిగి తొమ్మిదినంవత్సరాలు గడచుచున్నప్పటికిని పాకిస్తాన్‌లో ఒక్కమారుకూడ సక్రమమైన యెన్నికలు జరుగలేదు. అసలు యీనాడు పాకిస్తాన్ శాసనసభ దేశవిభజనకు పూర్వము ఇంగ్లీషువారి యాజమాన్యాన నెలకొల్పబడిన శాసనసభయే. ఈ శాసనసభకు కాలదోషము పట్టినది. ఇప్పుడు అది ప్రజలకు యేకొద్దిగనైనను ప్రాతినిధ్యము వహించునని చెప్పడానికి యేమాత్రమును వీలులేదు. ఈ శాసనసభకు బాధ్యతవహించు పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ సుహ్రావర్దీ ప్రజాస్వామిక విధానాలను గూర్చి ఉపన్యాసాలుచేయుట అత్యంత ఆశ్చర్యకరమైన సంగతి. ఇంట గెలిచి రచ్చ గెలువవలెనన్నట్లుగా మొట్టమొదలు తన దేశంలో సక్రమమైన యెన్నికలు జరిపించి అట్లు యెన్నుకోబడిన శాసనసభనుండి అధికారము స్వీకరించవలసిన బాధ్యత పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ సుహ్రావర్దీవారిదికదలదు స్వదేశములో యెన్నికలులేక, ప్రజాస్వామికంలేక, ప్రజాస్వామిక సాంప్రదాయాలులేక, ఇతర ప్రాంతాలనుగూర్చి యేమేమో ఉపన్యాసాలు మిస్టర్ సుహ్రావర్దీ చేయుట హాస్యాస్పదము. ఇప్పటికి పాకిస్తాన్‌లో దేశవిభజన తరువాత అరడజను మంత్రివర్గాలు మారినవి. సుస్థిర ప్రభుత్వముకల దేశముగా పాకిస్తాను లెక్కపెట్టుటకు వీలులేదు. ఇటువంటి పరిస్థితిలో తగుదునమ్మాయని సుహ్రావర్దీ ప్రధాని నీతి ప్రవచనాలు చేయుట నవ్వుబాటుగా నున్నది.

కాశ్మీరులో ప్రకటింపబడుచున్న ఒక పత్రిక వ్రాసిన సంపాదకీయము ప్రకారము ఆజాద్ కాశ్మీరు అని చెప్పబడు ప్రాంతములో ప్రజలకు ప్రాథమిక స్వత్వాలుకూడ లేవనియు, అక్కడ నివసించు కాశ్మీరీయులు అస్పృశ్యులకన్న హీనముగా చూడబడుచున్నారనియు, ప్రజల రాక పోకలపై నిర్బంధాలు విధింపబడుచున్నవనియు, ఆజాద్ కాశ్మీరు ప్రజలకిచ్చిన వాగ్దానాలు, పాకిస్తాన్ ప్రభుత్వము నిరవేర్పుట లేదనియు ఉద్ఘాటింపబడినది. ఆజాద్ కాశ్మీరు ప్రజలకు స్వయముగా తమ ప్రతినిధులను యెన్నుకొని, వారికి ప్రాతినిధ్యము వహించు ప్రభుత్వము నెలకొల్పుకొనుహక్కు నిరాకరింపబడినదనియు తల్లక్షణమే ఆ ప్రాంతమున సంపూర్ణ ప్రజాస్వామిక పద్ధతిని యెన్నికలుజరిపించి ప్రజా ప్రతినిధి ప్రభుత్వమును స్థాపింప చేయవలెనని యీ పత్రిక ఉద్ఘాటించినది. పాకిస్తాన్ మొట్టమొదలు తన దేశమున మరియు తన అధీనమునన్నున్న ప్రాంతాలలో యెన్నికల జరిపించి, శాసనసభలు నెలకొల్పి ప్రజాస్వామిక ప్రభుత్వాలను స్థాపించవలసియున్నది.

## నగరంలో నేరాల నిరోధం

### పోలీసుల జాగ్రతాచర్యల హెచ్చింపు

హైదరాబాద్, ఫిబ్ర 9

గడచిన కొన్ని నెలలముందు నగరములో దొంగతనాల సంఖ్య పెరుగుతున్నందున నగర పోలీసులు దొంగల పట్టుటకు ఎక్కువ కట్టుదిట్టాలను, జాగ్రతలను వహిస్తున్నారు- గడచిన రెండునెలలలో పోలీసువారు 50 మంది అనుమానితుల అరెస్టు చేశారు- రాత్రిలంతకూడ చోరీలు జరుగకుండ నగరపు అన్ని ప్రాంతాలలో పోలీసులు 400 కు పైగా గస్తీ తిరుగుతున్నారు.

## మానుకోట తాలూకాలో కమ్యూనిస్టుల పలుకుబడి

### రోజు రోజుకు తగ్గుతున్నవైనం

మానుకోట, ఫిబ్రవరి 9

మానుకోట తాలూకాలో యింకవరకు కమ్యూనిస్టు పార్టీకి 65 మంది రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరి పనిచేయుచున్నారని - తెలియుచున్నది-

దీనినిబట్టి కమ్యూనిస్టుల పలుకుబడి ప్రతిదినము ఎంతగా నన్నగిల్లుచున్నదో వ్యక్తం కాగలదు-

1-2-57 నేడీన బలపాల కమ్యూనిస్టు పార్టి కార్యకర్త పిండిపోలు పాపయ్య, మరియు మోద్గులగూడెం నుండి 4 మంది కమ్యూనిస్టు ప్రముఖ కార్యకర్తలు పెన్గపురం. కమ్యూనిస్టు కార్యకర్త బిరహా వీరయ్య మరియు కంబాలపల్లి గానుముంనుండి అంబటి సత్తిరెడ్డి సంగబత్తుల లక్ష్యయ్య మరి ఇరువురు కమ్యూనిస్టు కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టి విధానాలు నచ్చక ఆ పార్టీనుండి తొలగారు-

### కమ్యూనిస్టులు లూటీలకు దిగారు

మానుకోట తాలూకా రాజాలు గ్రామములో నానాజీకి పెరిగిపోవుచున్న కాంగ్రెసు బలానికి అణగారిపోయిన కమ్యూనిస్టులు తమ కక్షికొద్ది దౌర్జన్య కర్యలకు కలబడి కాంగ్రెసు కార్యకర్తల ఆస్తిపాస్తులను నష్టపరచ పూనుకున్నారు- ఇదే గ్రామస్థుడగు కాంగ్రెసు కార్యకర్త పోతుల గోపయ్య మిరపతోటలో అర్ధరాత్రి జొరబడి వీరు జాజాపు 4 బస్తాల మిరపకాయలను దొంగిలించుకు పోయినారు- యీ విషయము ఋజువుఅయి గ్రామస్థుల అసహ్యమునకు గురియైన కమ్యూనిస్టులు, సరిసర గ్రామాలలో ప్రజలముందు తలఎత్తుకోనలేక పోవుచున్నారు-

వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల 'కాలేజి డే' 12 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు జరుగుతుంది- ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు- శ్రీమతి సంజీవరెడ్డి బహుమతులు పంచిపెడుతుంది-

మీర్ ఆలం చెరువువద్దగల కాన్సులాట్‌లో బాచ్ డీలర్స్, అపోసియేషన్ సర్వసభ్య సమావేశం 10 వ తేదీ ఉదయం 8 గంటలకు జరుగుతుంది-

## ధేబర్ బెంగ్లూర్ ప్రయాణం

### ఆంధ్ర- తెలంగాణాల పర్యటన పూర్తి

హైదరాబాద్, ఫిబ్ర 9

ఆంధ్ర- తెలంగాణా ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని పూర్తిచేసుకొని కాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్- ధేబర్ నేడు ప్రత్యేక విమానంలో బెంగ్లూర్ వెళ్ళారు వీరిని విమానాశ్రయంలో పి-సి-సి- అధ్యక్షులు నరోత్తమరెడ్డి, స్పీకర్ కాశీశ్వరరావు కార్మిక మంత్రి వి- వి- రాజు, విద్యుచ్ఛక్తి మంత్రి కె- వి- నరసింగరావు, నిజాంద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు వి-వి- మరుమూర్తి శ్రీమతి శ్రీకాయక్కపీర్ సాగనంపారు-

## కేరళ ప్రభుత్వం

### 70 వర్గాల వెనుకబడిన తరగతులుగా గుర్తింపు

త్రివేండ్రమ్, ఫిబ్ర 9

కేరళ ప్రభుత్వం రాష్ట్రంలో 70 వర్గాలను వెనుకబడిన తరగతులుగా గుర్తించినది.- ఈ కులాలవారికి ప్రభుత్వోద్యోగ నియామకాలలో రాష్ట్రాంగపు 16 వ వర్గీకరణను అనుసరించి రిజర్వేషన్ ఉండగలదు. ఈ వెనుకబడి వర్గాలలో పూర్వ తిరుకొచ్చి వర్గీయ ప్రభుత్వం మరియు మలబార్ కాసార్‌గోడ్ ప్రాంతాలలో మద్రాస్ ప్రభుత్వం గుర్తించిన వెనుకబడిన వర్గాలు కలవు

# కశ్మీర్ సమస్య శాంతియుత పరిష్కారానికి పాకిస్తానే ఆటంకంగా ఉన్నది

## నూన్ ఆరోపణలకు భారత ప్రతినిధి కృష్ణమీనన్ సమాధానం

న్యూయార్క్, ఫిబ్రవరి 9

కశ్మీర్‌పై దాడిని పురికొల్పి కబళింప చూచినది పాకిస్తానేకాని ఇండియా కాదని, పాకిస్థాన్ ఈ సమస్య శాంతియుత పరిష్కారాన్ని క్లిష్టం చేస్తున్నదని పాక్ ప్రతినిధి భారత దేశంపై చేసిన అసత్య ఆరోపణలకు భారత ప్రతినిధి వి. కె. కృష్ణ మీనన్ సమాధాన మిచ్చారు. వీరి ప్రసంగం తర్వాత గతరాత్రి భద్రతామండలి సమావేశం వాయిదా పడినది.

భద్రతామండలి యొక్క తన్నే సమావేశంలో కాశ్మీర్ సమస్యపై 11 రాజ్యాల కమిటీ తన అభిప్రాయాల నివేదించగలదు- మంత్రి సమావేశం జరుగడానికి ఇంకా రెండు వారాలు పట్టగలదు. తరుగా జరిగే ప్రయత్నం సంప్రదింపులలో యునైటెడ్ స్టేట్స్, ఫ్రాన్స్, బ్రిటన్, ఇంకా ఆస్ట్రేలియా జాతీయ వైఖరులాంటి దేశాలు పాల్గొనగలవు.

గత సమావేశంలో పాక్ ప్రతినిధి మాట్లాడిన ఆరోపణలకు భారత ప్రతినిధి కృష్ణమీనన్ సమాధానమిస్తూ మాసంధ్యాకాలప్రయాణం ద్వారా కాశ్మీర్ భారతదేశంలో చేర్చబడ్డదన్న అభూతకల్పనను ఖండించాడు కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయాన్ని చేపట్టక పాకిస్థాన్ అని అని కొండజాతులవారిని కాశ్మీర్‌పై దాడికి పురికొల్పినారని ప్రోత్సహించినదన్నారు. కాశ్మీర్‌కోసమై దానిని రక్షించడానికి భారతదేశంనుండి వచ్చి దాడిదారుల వెనక్కు తరిమివేసినది. భారతదేశ స్వాతంత్ర్యం ప్రకటింపబడడానికి పూర్వము కాశ్మీర్ మహారాజా మరియు భారత దేశం మధ్యలో జరిగిన ఒప్పందాలు జరిపారన్న వార్తను శ్రీమీనన్ ఖండించాడు-

కృష్ణమీనన్ ఇంకా ఇలా తెలిపాడు-

కాశ్మీర్‌పై దాడి జరుగడానికి పూర్వం కాశ్మీర్ మహారాజా మరియు లార్డ్‌మౌంట్ బాటెన్ మధ్య ఎట్టి సంప్రదింపులు జరగలేదు- జరిగినట్టు ఎట్టి ఆధారాలు సూచాలేవు. అక్టోబర్ 25 వ తేదీ పూర్వం కాశ్మీర్ లో భారత సైన్యాల పంపడానికి ఎట్టి ఆలోచనలు జరుగలేదు.

కాశ్మీర్‌ను దోచివేస్తూ ప్రజాసంక్షేమాన్ని జరుపుకున్న కొండ తెగవారినుండి రక్షించుటకు భారత దేశం తన సైన్యాన్ని పంపినది. దాడి దారులు తొలుత 20 వేలు ఉండిరి వారి సంఖ్య 72 వేలకు పెరిగినది.

సంయుక్త రాజ్యసమితి కమిషన్ కాశ్మీర్ సమస్యను చేపట్టిన ప్రతిమలో పదకొండు ప్రతిపాదనలు చేయబడగా వాని నన్నింటిని పాకిస్థాన్ అంగీకరించినదని ఇండియా యోధృవీకరించినదన్న పాక్ ఆరోపణను మీనన్ ఖండించాడు.

భారతదేశంనుండి సరిహద్దులలో సైన్యాలు సిద్ధంగా ఉంచినదన్న ఆరోపణ కేవలం అసత్యమని భారతదేశానికి లాంటి పెద్దదేశం సైన్యాన్ని కేంద్రీకరించడం జరిగిన అట్టి సమాచారం రహస్యంగా జరుపుతూ పొక్కకుండా ఉండటంకష్టమనుకున్నాడు- కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు భారతదేశంలో క్రొత్త సంబంధాన్ని మేము విశ్వాసం చేసుకొనలేదు- ఈ సంబంధాలు దీర్ఘకాలంనుండే ఉన్నాయి.

ఇండియాలో సాయుధ సైన్యాలలోగాని, సివిల్ ఉద్యోగాలలోగాని ముస్లింలకట్ల ఎట్టి పాక్షికత్వం కనపరచబడటం లేదని సైనిక సివిల్ ఉద్యోగాలలో చాలా మంది ముస్లింలు ఉన్నారని వారిలోనుండి భారత ప్రతినిధి- భారత దేశంలో మతకలహాలు అనేవి లేవు- కూడ్చు పాకిస్థాన్‌నుండి 40 లక్షలకు పైగా దేశవిభజన జరిగినప్పటినుండి భారత దేశానికి వలసవచ్చారు- కాశ్మీర్ సమస్యపై పాకిస్థాన్ చేస్తున్న వాదం కేవలం మత ప్రాతిపదికపైన ఆధారపడివున్నది- కాశ్మీర్‌లో యుద్ధ విరమణ జరిగినదనంటే అపరిహార్యమైన కారణాలేమి సరిహద్దుగా తీసుకొనుటకు వీలు లేదు- పాకిస్థాన్ కాశ్మీరు ఆక్రమించిన భాగంనుండి సైన్యాలను ఉపసంహరించక ఆక్రమించిన కాశ్మీరు భాగాన్ని తనలో కలుపుకొని సైనికసన్నాహాలు చేస్తున్నది-

(రేపటి చూడుడు)

## ప్రజల కష్టాలు తీర్చే పార్టీ ఏదోగుర్తించి ఓటివ్వండి

### వరంగల్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు ధేబర్ ఉద్ఘాటన

[మూ. వి] వరంగల్, ఫిబ్రవరి 9

ఆంధ్ర తెలంగాణాలు కమ్యూనిస్టుల కంచుకోటలు అని తలపడు కూలిపోయినవి. మతోపాలు కట్టుకొని అమాయక ప్రజానీకాన్ని హింసించిన కాలాలు, బ్రిటిష్ పరిపాలన, నిజాంరాజరికాలలోటాటు కమ్యూనిస్టులు జరిపేహత్యాకాండలు, వారు కట్టుకున్న కంచుకోటలను కదిలులేకోన్నుఖంగా ఎదిరించి నిర్మూలించారు. పాలభీతిలేని కమ్యూనిస్టు నిజాంకల ఆశీర్వాదం నేడు తెలంగాణాలోనున్న ప్రాంతాలయందలి హెయన్.పి. అభ్యర్థులకుండి- అసలు విజయావకాశాలేని వారంతా సైన్యం లేని సైన్యాధిపతులు అపార్టీలోని వారంతా కాయకులే- వారికి ఇంత వరకూ ఒక ధ్యేయము టూ, ఒక ఇల్లంటూ ఏదీలేదు. ఈలాంటివారు తమ ఉనికిమన్నుకొంటూ - ఎన్నికలలో లోటీకిస్తూ కమ్యూనిస్టుల ఆశీర్వాదాల్ని పొందుతున్నారు. కాంగ్రెసుకు కోటలంటూ ఏవీలేవు. అసలు కుపాకులుంటేకదా కోటలుకావాలి- కాంగ్రెసువారి కోటలల్లా ప్రజల హృదయాలేనని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. యన్. ధేబరు 7 వ తేదీన ఎన్నికలసభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీధేబర్ మామునూరు విమానాశ్రయానికి చేరుకోగానే ఇచటవారికి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీనరోత్తమరెడ్డి, మంత్రి శ్రీకె. వి. నర్సింగరావు, అసెంబ్లీ స్పీకర్ శ్రీకాశీశ్వరరావు, మంత్రి కళాపెంకటరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీజి హయగ్రీవాచారి, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీడాక్టర్ టి. యన్. మూర్తి, కార్యదర్శి శ్రీ ఇ మహనూధినరావు మరంగల్లు నియోజక పార్లమెంటుసభ్యులు అసెంబ్లీ అభ్యర్థులు పొదలిభాస్, ఖుర్రాం బేగ్ గారలు స్వాగతమిచ్చారు. శ్రీధేబర్ తమ ప్రసంగంలో ఇలా తెలిపారు.

"ఇప్పుడు జరుగబోయే ఎన్నికలు రెండవ ఎన్నికలు- మీరు మీ విజ్ఞానాన్ని ఉపయోగించి పార్టీ ప్రజాభ్యుదయానికి పనిచేస్తున్నదో ఆ పార్టీకి ఓటివ్వండి. మన భారత దేశములో అనులుజరుగబడుతున్న ప్రజాస్వామ్యం మరేదేశంలో కానరాదు. ఈనాడు కాంగ్రెసు అతిక్రూర్యములో ప్రజలకం రొదుటు, జనతంత్ర ప్రజాతంత్ర వాదాలతో సామ్యవాద సమాజవ్యవస్థకొరకు ప్రయత్నిస్తున్నది. ప్రజలకం మనం స్వాతంత్ర్యము పొందిన కొద్దిసంవత్సరాలలోనే సాధించిన ఘనకార్యాల్ని మన పురుషార్థాల్ని చూచి ఆశ్చర్యపోయింది. గత అయిదుసంవత్సరాలలో దేశ ప్రజలకు ఎంతో మేలును చేకూర్చినది. ఇప్పుడు మళ్ళ నిన్నయాలలో తిరిగి రెండవసారి ఎన్నికలనుజరుపుకోబోతున్నాం. ఈలాగే ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నికల్ని అతి ఉత్సాహంగాజరుపుకొంటూ, ఈ ఎన్నికలలో మీరు కాంగ్రెసు పక్షాన నుండే వాన్ని తీసుకవచ్చాను. ఈ సందేశం దేశంలోని అన్ని పార్టీల సందేశాలకంటే చాలా మహత్తరమైంది. ఈ సందేశం ప్రజలందరికర్థం కావాలి. తోటి దేశకార్యాలు కాపాడాలని మీ ముందుకు వచ్చాను. మరొకవైపు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని వివిధ రకాల పార్టీల అభ్యర్థులు మీకు మీ ఓటులడుగుతూ మీముందుకువచ్చారు. వీరంతా విందుకొచ్చారు? స్వాతంత్ర్యానంతరం భారతదేశ ప్రజలపైన రాజ్యాంగనిర్వహణాధికారులనెన్నుకొనే పవిత్రమైన బాధ్యత ఒకటి పడింది- దానికే ఈఎన్నికలంటే ఒకరిని కాలిపించటం మరొకర్ని ఓడించడం కాదు. ప్రజల దేశహితమైన ఒక పార్టీ ప్రణాళికనుగూర్చి తమఖాళీ మనస్సాన్ని తెల్లపరించడం.

బ్రిటిష్ పరిపాలన అంతమైన తర్వాత నైజాంకన భవిష్యత్తుపరిపాలననుగూర్చి ఆలోచించలేదు అందుకే సంస్థానంలో అరాజకాలు విజృంభించి అశాంతి ప్రబలి హత్యాకాండలు జరిగినవి- విజ్ఞానను పాటించని ఒక రాజువల్ల సంస్థానం అల్లరిపాలుకావటం ప్రజలుఘోరాతి ఘోరంగా హింసింపబడటం భారత ప్రభుత్వానికి సహించరానిదైనది- తి పరకు భారత ప్రభుత్వం చేయరాదనుకొని పోలీసుయాక్షన్ ద్వారా నిరంకుశ పరిపాలననుండి సంస్థాన ప్రజలను విముక్తులనుగా చేసింది- అలాగే మీరు కూడా మీ హితాన్ని కోరే కాంగ్రెసు సంస్థను విడవాడి ఇతర పార్టీలవారిని నెత్తికిస్తే మీకు ఎన్నికస్థానం కల్గుతాయో చెప్పలేను. పదవుల్ల ఆశతో కొలుపొందే తాత్కాలిక పార్టీల ప్రజాప్రతినిధులు ప్రజల కెలాంటి మేలును చేయలేరు.

భారత దేశ స్వాతంత్ర్యానికి దేశంలో పలు ప్రాంతాల యందలి ప్రజలు స్త్రీపురుషుల భేదం లేకుండా, మతాలప్రసక్తి లేకుండా కాంగ్రెసు అభ్యర్థులకు అత్యధిక సంఖ్యలో ఓటివ్వడానికి సిద్ధపడినారు. ఇంకా దేశంలోవున్న ఉచ్చ, నీచ భావాల్ని తొలగించి, సమానత్వ సౌభ్రాతృత్వాలను పోషించిస్థాపన ద్వారా పెంపొందించాలి. దేశాన్ని సస్యశ్యామలంగా రూపొందించే బాధ్యత కాంగ్రెసుపైయుంది దీనికి మీసహకారం కావాలి. అందుకు మీరు కాంగ్రెసుకే ఓటివ్వాలి- అనాదిగ మనదేశంలో శాంతిసౌభ్రాతృత్వాలు వుండేవి. (60) పండ్లకీ ప్రత్యక్షవిధానాలద్వారా ప్రజల అసంతృప్తిని కాంగ్రెసుస్వాతంత్ర్యాన్ని మరోమారు నాయకత్వములో సంపాదించింది. అన్నికష్టాలు తీరి పండుభోజనం అనుభవించిన తర్వాత కమ్యూనిస్టుల నిర్జీవమైన ప్రజలంకష్టాలు తీరుస్తామంటూ భోజనానికి సిద్ధమౌతున్నారు- ఈలాంటి పిందులో కష్టాల్ని పంచుకొనని కమ్యూనిస్టులకు ఏలా స్థానంఇవ్వటం? ఈపనస్య ప్రజలేతీర్చాలి. ఈకమ్యూనిస్టులకు పనులకు వీరికి రెండు దంతాలున్నవి పైకికనిపించే దంతాలు అందరిని ఆకర్షించేశాయి. అలాగే వీరు బయట ప్రజోపయోగానికనిపిస్తే కార్యక్రమాలుకూడా. ఇక లోపలున్నవి కమ్యూనిస్టునియంతృత్వ స్థాపనకుద్దేశింపబడినవి.

తెలంగాణాలో పి. యస్. పి- కి కమ్యూనిస్టులమధ్య కుదుర్చుకొన్న ఒప్పందాల ఫలితాలు ఎన్నికల తర్వాత వారికే బోధపడుతవి. వీరి ఈ కలయిక, దొంగలు దొంగలు దోచిన పంచుకున్న విధానంగా వుంది.

ఏటిలో కొట్టుకొనిపోతున్న గడ్డిలనును చూచి గొల్లవాడు దాన్ని గాంగడిగా భావించి పెరిగా అ

చింది. అకాంక్షనుకారే తిరిగి ఎన్నికలలోకొచ్చి దేశంలోని దారిద్ర్యం నిరుద్యోగం ఆకలి మొదలగు దీనపుకుసలనుపర్యాలోచించాలని తద్వారా దేశకళ్యాణం కాంక్షించాలని మీముందుకు వచ్చారు. మరొకవైపు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని వివిధ రకాల పార్టీల అభ్యర్థులు మళ్ళీ మీ ఓటులడుగుతూ మీముందుకువచ్చారు. వీరంతా విందుకొచ్చారు? స్వాతంత్ర్యానంతరం భారతదేశ ప్రజలపైన రాజ్యాంగనిర్వహణాధికారులనెన్నుకొనే పవిత్రమైన బాధ్యత ఒకటి పడింది- దానికే ఈఎన్నికలంటే ఒకరిని కాలిపించటం మరొకర్ని ఓడించడం కాదు. ప్రజల దేశహితమైన ఒక పార్టీ ప్రణాళికనుగూర్చి తమఖాళీ మనస్సాన్ని తెల్లపరించడం.

బ్రిటిష్ పరిపాలన అంతమైన తర్వాత నైజాంకన భవిష్యత్తుపరిపాలననుగూర్చి ఆలోచించలేదు అందుకే సంస్థానంలో అరాజకాలు విజృంభించి అశాంతి ప్రబలి హత్యాకాండలు జరిగినవి- విజ్ఞతను పాటించని ఒక రాజువల్ల సంస్థానం అల్లరిపాలుకావటం ప్రజలుఘోరాతి ఘోరంగా హింసింపబడటం భారత ప్రభుత్వానికి సహించరానిదైనది- తి పరకు భారత ప్రభుత్వం చేయరాదనుకొని పోలీసుయాక్షన్ ద్వారా నిరంకుశ పరిపాలననుండి సంస్థాన ప్రజలను విముక్తులనుగా చేసింది- అలాగే మీరు కూడా మీ హితాన్ని కోరే కాంగ్రెసు సంస్థను విడవాడి ఇతర పార్టీలవారిని నెత్తికిస్తే మీకు ఎన్నికస్థానం కల్గుతాయో చెప్పలేను. పదవుల్ల ఆశతో కొలుపొందే తాత్కాలిక పార్టీల ప్రజాప్రతినిధులు ప్రజల కెలాంటి మేలును చేయలేరు.

భారత దేశ స్వాతంత్ర్యానికి దేశంలో పలు ప్రాంతాల యందలి ప్రజలు స్త్రీపురుషుల భేదం లేకుండా, మతాలప్రసక్తి లేకుండా కాంగ్రెసు అభ్యర్థులకు అత్యధిక సంఖ్యలో ఓటివ్వడానికి సిద్ధపడినారు. ఇంకా దేశంలోవున్న ఉచ్చ, నీచ భావాల్ని తొలగించి, సమానత్వ సౌభ్రాతృత్వాలను పోషించిస్థాపన ద్వారా పెంపొందించాలి. దేశాన్ని సస్యశ్యామలంగా రూపొందించే బాధ్యత కాంగ్రెసుపైయుంది దీనికి మీసహకారం కావాలి. అందుకు మీరు కాంగ్రెసుకే ఓటివ్వాలి- అనాదిగ మనదేశంలో శాంతిసౌభ్రాతృత్వాలు వుండేవి. (60) పండ్లకీ ప్రత్యక్షవిధానాలద్వారా ప్రజల అసంతృప్తిని కాంగ్రెసుస్వాతంత్ర్యాన్ని మరోమారు నాయకత్వములో సంపాదించింది. అన్నికష్టాలు తీరి పండుభోజనం అనుభవించిన తర్వాత కమ్యూనిస్టుల నిర్జీవమైన ప్రజలంకష్టాలు తీరుస్తామంటూ భోజనానికి సిద్ధమౌతున్నారు- ఈలాంటి పిందులో కష్టాల్ని పంచుకొనని కమ్యూనిస్టులకు ఏలా స్థానంఇవ్వటం? ఈపనస్య ప్రజలేతీర్చాలి. ఈకమ్యూనిస్టులకు పనులకు వీరికి రెండు దంతాలున్నవి పైకికనిపించే దంతాలు అందరిని ఆకర్షించేశాయి. అలాగే వీరు బయట ప్రజోపయోగానికనిపిస్తే కార్యక్రమాలుకూడా. ఇక లోపలున్నవి కమ్యూనిస్టునియంతృత్వ స్థాపనకుద్దేశింపబడినవి.

తెలంగాణాలో పి. యస్. పి- కి కమ్యూనిస్టులమధ్య కుదుర్చుకొన్న ఒప్పందాల ఫలితాలు ఎన్నికల తర్వాత వారికే బోధపడుతవి. వీరి ఈ కలయిక, దొంగలు దొంగలు దోచిన పంచుకున్న విధానంగా వుంది.

ఏటిలో కొట్టుకొనిపోతున్న గడ్డిలనును చూచి గొల్లవాడు దాన్ని గాంగడిగా భావించి పెరిగా అ

## చవుకగా పుష్టికరమైన ఆహారం

### మైసూరు పరిశోధనా సంస్థ సాగించిన కృషి

ఆహార రంగంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ఎలాంటి పరిణామ పాత్ర వహించగలదో మద్రాసు విశ్వవిద్యాలయ శతాబ్ద్యుత్సవప్రదర్శనంలో మైసూరులోని కేంద్ర ఆహార విజ్ఞాన పరిశోధనా సంస్థ ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను సందర్శించిన వారికి బోధపడగలదు. గిండీలో అంగళ్ళు చెట్టియార్ సాంకేతిక విజ్ఞాన కళాశాలలో ఏర్పాటు చేయబడిన యీ ప్రదర్శనంలో మైసూరు సంస్థ కనిపెట్టిన కొత్తకొత్త ఆహార పదార్థాలూ, పండ్లనూ, కూరగాయలనూ భద్రపరచే పద్ధతులూ అందు ప్రదర్శింపబడ్డాయి.

ప్రజలకు చవుకగా పుష్టికరమైన ఆహార పదార్థాన్ని అందివ్వడానికి యీ సంస్థ సాగించిన కృషిఫలితంగా ఎమ్-పి-ఎఫ్ అనే బహుళ ప్రయోజక ఆహార పదార్థం ఉత్పత్తి చేయబడింది. పూర్తిగా దేశంలోనే లభించే పదార్థాలతో చేయబడిన ఈ ఆహార పదార్థంలో మాంసకృత్తులూ, విటమినులూ, ఖనిజ పదార్థాలూ పుష్కలంగా ఉన్నాయి. రోజుకు ఒక అణా విలువైన ఎమ్-పి-ఎఫ్ ఆహార పదార్థాన్ని భుజించినట్లయితే, మనం పుష్టికరమైన ఆహారాన్ని తీసుకున్నట్లే. పాఠశాలా విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకంలో మద్రాసు కార్పొరేషన్ యీ 

# హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ సాధించిన అభివృద్ధి

## ఉత్పత్తి లక్ష్యాల అధిగమనం

హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ యీవారం వందవ లేతు యంత్రాన్ని ఉత్పత్తి చేసింది. 1956-57వ ఆర్థిక సంవత్సరానికి 57 లేతు యంత్రాలనుఉత్పత్తిచేయాలని లక్ష్యంకాగా అప్పుడే ఆలక్ష్యం అధిగమించబడింది ఉత్పత్తిసుమారు రెట్టింపుఅయింది

భారతదేశంలో యంత్ర పరికరాల ఫ్యాక్టరీ వివిధంగా దినదినాభివృద్ధిచెందుతూ వచ్చిందో, పారిశ్రామికాభ్యుదయ కృషిలో యీ ఫ్యాక్టరీ ఎలాంటి మహత్తర పాత్రను నిర్వహిస్తుందో క్రింద వ్యాసం చర్చిస్తోంది

### ప్రారంభ చరిత్ర

దేశంలో యంత్ర పరికరాల ఉత్పత్తి 1890వ సంవత్సరంలోనే ప్రారంభమయింది అప్పటి నుంచి 1930 వరకూ యీ ఫ్యాక్టరీ సాధించిన అభివృద్ధి ఏమీ సంతృప్తికరంగా లేదు. తమ ఉపయోగం నిమిత్తం ఫ్యాక్టరీ యజమానులు సాలీనా 100 రకాలపరికరాలనుమాత్రమేఉత్పత్తి చేసుకునేవారు. రైల్వేలకూ, అర్డినెన్సు ఫ్యాక్టరీలకూ, తదితర కర్మాగారాలకూ అవసరమైన యంత్ర పరికరాలు విదేశాలనుంచి ముఖ్యముగా బ్రిటనునుంచిదిగుమతిఅయ్యేవి రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమవడంతో విదేశాలనుంచి యీవస్తువులను దిగుమతి చేసుకోవడం కష్టసాధ్యమయింది. దేశంలో పరిశ్రమలకూ, ముఖ్యంగా రక్షణ సామగ్రులను ఉత్పత్తి చేయడానికి యంత్ర పరికరాల అవసరకతఎక్కువయింది ఇందుకుగాను, భారత ప్రభుత్వం యంత్ర పరికరాలకంట్రోలు ఉత్తరువును ఆమోదించి, యంత్ర పరికరాల కంట్రోలరును నియమించింది దిగుమతులను క్రమబద్ధం చేయడం, స్థానికోత్పత్తుల నాణ్యాన్ని పెంపొందించడం, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలకూ, తదితర యుద్ధపరిశ్రమలకూ మేలిరకం యంత్ర పరికరాలను సరఫరాచేయించడం - ఇవే ఆయన నిర్వహించవలసిన విధులు - నేటి భారతయంత్ర పరికరాల పరిశ్రమకు ఇదే నాంది.

యుద్ధావసరాల నిమిత్తం ప్రభుత్వం ఒక యంత్ర పరికరాల డైరెక్టరేటు కార్యాలయాన్ని నెలకొల్పింది. ఇంజనీరింగు కార్ఖానాలను యంత్ర పరికరాలను ఉత్పత్తిచేయమని యీ కార్యాలయము ప్రోత్సహించింది ఇందుకు 5 పెద్ద ఫ్యాక్టరీలకు భారత ప్రభుత్వం యంత్రాలను సరఫరా చేసి,సహాయపడింది స్వదేశీ ఉత్పత్తి వారల్లకు సాంకేతిక విషయ జ్ఞానం కల్గించడానికి బ్రిటను నుంచి ఒక ప్రవీణుల బృందం భారతదేశానికి వచ్చింది.

ఈ చర్యల ఫలితంగా యీ పరిశ్రమను ఎంతో అభివృద్ధి చెందింది 1942 లో భారతదేశం 273 రకాల పరికరాలను మాత్రమే ఉత్పత్తిచేయగా, 1946లో దేశంలో8,810 రకాల పరికరాలు ఉత్పత్తి అయ్యాయి-

### హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

1947లో దేశవిభజన జరగడంతో దేశంలో యంత్రపరికరాల ఉత్పత్తి శక్తి తగ్గింది- దేశీయావసరాలకు అనుగుణంగా యీ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి స్వాతంత్ర్య సిద్ధి అనంతరం ప్రణాళికలు రూపొందించబడ్డాయి- దేశంలో యంత్ర పరికరాలను ఉత్పత్తి చేస్తున్న ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని గణించి, ఉత్పత్తిని పెంపొందించడానికి తీసుకోదగుచర్యలను సూచించడానికి 1947 లో ఒక ప్రత్యేక సంఘం నియమించబడింది- పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు రోజురోజుకూ పెరుగుతున్నందున 1961 నాటికి భారతదేశానికి 9 నుంచి 10 కోట్ల రూపాయల వరకూ విలువైన మొత్తం అయిదారు వేల రకాల యంత్ర పరికరాలు అవసరం కాగలవని వారు అంచనా వేశారు-

ఈ అవసరాలను తీర్చడానికి గాను భారతప్రభుత్వం అంతవరకూ దేశంలో ఉత్పత్తి కాకుండాఉన్న పరికరాలను తయారు చేసే నిమిత్తము బెంగుళూరులో 10 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఒకఫ్యాక్టరీని నెలకొల్పేందుకు ఒక స్విడ్జర్లాండు పారిశ్రామిక సంస్థతో 1949 ఏప్రిల్‌లో ఒక ఒప్పందము కుదుర్చుకుంది. ఈ ఒప్పందంక్రింద యీ ఫ్యాక్టరీలో 900 వేగమైన లేతు యంత్రములూ, 240 భారీ డ్రిల్లింగు యంత్రాలూ, 460 పిండిమరలూ- మొత్తం 1500 యంత్రాలు సాలీనా ఉత్పత్తి చేయబడతాయి. ఆధునిక యంత్రాలు అమర్చబడిన యీ ఫ్యాక్టరీ 1954 అక్టోబరులో ఉత్పత్తి ప్రారంభించింది

ప్రాథమిక దశ దాటిన యీ ఫ్యాక్టరీలో ప్పుడు, 1,787 మంది పని చేస్తున్నారు వీరిలో 55 గురు విదేశాలకు చెందిన సాంకేతిక నిపుణులు. దిగుమతి చేయబడిన పరికరాలతో 1955లో మొదటి 12 లేతు యంత్రాలూ కూర్చబడ్డాయి.

ఈ ఫ్యాక్టరీలోనే పూర్తిగా ఉత్పత్తి చేయబడిన మొదటి ఐదు లేతు యంత్రాలూ 1956 మే 31 వ తేదీన బయటకు వచ్చాయి ఎన్నడూ లేనంత-ఎక్కువగా అంటే, నెలకు24 లేతుల చొప్పున 1953 నవంబరు, డిసెంబరు నెలలలో ఉత్పత్తి సాగింది. ఈ జనవరిలో 25 లేతు యంత్రాలను ఉత్పత్తి చేసి యీ ఫ్యాక్టరీ పూర్వపు రికార్డును అధిగమించింది.

1956-57 ఆర్థిక సంవత్సరానికి 57 లేతు యంత్రాలను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం ఇదివరకే అధిగమించబడింది. ఇంతవరకూ మొత్తం 100 లేతు యంత్రాలు ఉత్పత్తి చేయబడ్డాయి 1957 మార్చి నెలాఖరుకు యీ ఉత్పత్తి 142 కు అంటే, లక్ష్యముపై నూటికి 250 వంతులు పెరగగలదని అంచనా వేశారు

### అభివృద్ధి ప్రణాళికలు

పెట్టుబడి ఖర్చుల నిమిత్తము ద్వితీయ పరిణామిక క్రింద యీ ఫ్యాక్టరీ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు అదనంగా కేటాయించబడింది. దానితో మొత్తంమీద అన్ని రకాల యంత్ర పరికరాలూ, సూక్ష్మ పరికరాలలో సహా యీ ఫ్యాక్టరీలోనేఉత్పత్తి చేయబడగలవు. 1956-56 నాటికి ఒక్కొక్క షిఫ్టులో సాలీనా 4 వందల యంత్రాలను తయారు చేయ సామర్థ్యము గల యీ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని క్రమంగా ఇంకా షిఫ్టులు చేయడముద్వారా - పెంపొందించడానికి కృషి జరుగుతోంది. అందుకై దళవారీగా ఒక అభివృద్ధి పథకం అమలు జరుగుతోంది.

ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి సంతృప్తికరముగా సాగుతూ ఉండడంతో మిల్లింగు యంత్రాలూ, గ్రైండింగు యంత్రాలూ మొదలైనవాటినికూడా యీ ఫ్యాక్టరీలోనే ఉత్పత్తిచేయించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి వివిధ రకాల యంత్ర పరికరాలను ఉత్పత్తి చేయడానికి లైసెన్సు ఒప్పందాలను కుదుర్చుకునేందుకుగాను భారతప్రభుత్వము ఒక ప్రతినిధివర్గాన్ని విదేశాలకు పంపింది. తత్ఫలితంగా యీ ఫ్యాక్టరీలో మిల్లింగు యంత్రాలను ఉత్పత్తి చేసేందుకు ఫ్రిట్జు వెర్నర్ అనే ప్రసిద్ధ జర్మను వ్యాపార సంస్థతో ఒక ఒడంబడిక కుదిరింది. తక్కిన రకాల యంత్రాల విషయంలోకూడా మరికొన్ని వ్యాపార సంస్థలతో భారత ప్రభుత్వము కుదుర్చుకోవలసిన ఒప్పందాలను గురించి ప్రస్తుతం పరిశీలన సాగుతోంది

ఈ ఫ్యాక్టరీలో లోహాలను పోతపోసే యంత్రాగారాన్ని నిర్మించడానికి త్వరలోనే పని ప్రారంభమవుతుంది ఈ ఫ్యాక్టరీకూడా ఇంకా అవసరాలకు తగినట్లు విస్తరించబడుతుంది ఈ ఫ్యాక్టరీ భవనాలకు సుప్రసిద్ధ పారిశ్రామిక శిల్పులు నమూనాలు తయారు చేశారు. ఈ ఫ్యాక్టరీలో పని చేసే అన్ని తరగతుల సిబ్బందికీ వసతులు నిర్మించబడుతున్నాయి ఈ విధముగా యీ ఫ్యాక్టరీలో విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడానికి గాను సుమారు 55 ఎకరాల భూమి అదనంగా స్వాధీనపరుచుకోబడింది.

### సిబ్బందికి శిక్షణ

నవరించబడిన కార్యక్రమానికి అనుగుణ్యంగా ఉత్పత్తి కార్యక్రమం సాగడానికి జరుగుతున్న సంవత్సరంలో యీ ఫ్యాక్టరీలో రెండు షిఫ్టులు వీర్పాటుచేయబడ్డాయి- ఫలితంగా ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది సంఖ్య పెరిగింది- సిబ్బంది సంఖ్య పెరగడంతో వారికి తర్ఫీదు ఇవ్వడానికిగాను శిక్షణ వ్యవస్థను కూడా విస్తరింపచేయవలసి వచ్చింది-

# బాధ్యత మనదే

—వినోబా

ప్రభుత్వసంస్థ, మతసంస్థ ఈరెండూ నేడు బాలబలీయమైనవి. రెండూ కూడా ప్రజలకు సేవచేయటకొరకే ఏర్పడినవి- కొన్నిప్రత్యేక పరిస్థితులలో అప్పుడుఏర్పడిన అత్యవసర సామాజిక అవసరములను తీర్చుటకే అవిజన్మించినవి. నేటికి అవి అంత ఉపయోగకారిగాఉన్నా, వాటి నుండి విముక్తి చెందవలసిన సమయం వచ్చింది. ఇలా అంటున్నానంటే ఒక్క నిమిషమాత్రమునకయినా మనం ధర్మరహితులం కావాలని గాని లేకఅరాజకవాదులం కావాలనిగాని నాఅభిప్రాయంకాదు. మతసంస్థనుండి ధర్మమును, ప్రభుత్వసంస్థయొక్క నిర్బంధవిధానమునుండి సాంఘికసంక్షేమమును విడదీయాలని మాత్రమే నాఅభిప్రాయం. ఇంతవరకూ రెండుసంస్థలూ మనఅవసరాలనుతీర్చాయి అయితే యిక ముందు అవిమామూలుగా కొనసాగితే వానివల్ల సమాజమునకు లాభంకన్న నష్టమేహెచ్చుఅని నా నిశ్చితాభిప్రాయము.

నేడు పశ్చిమదేశములస్థితి ఏమిటి? పెద్దమతాలగు క్రైస్తవ, మహమ్మదీయ, హిందూ, బౌద్ధమతాలనే ఉదాహరణగాతీసుకుందాం. ఈ మతాలన్నీ తమతమ పక్షమున బలీయసంస్థలను నిర్మించుకున్నాయి వంశ పారంపర్యంగా మతవిధులను నడుపుటకు పీఠాధిపతులు ఏర్పడ్డారు క్రైస్తవమతమునకు ఉన్నపాఠశాలలు పోపు రిలిజియస్‌డిపార్టుమెంటులో మినిస్టర్లక్రింద కలెక్టరు, తహసిల్దార్లు పనిచేసినట్లుగానే పోపుక్రింద ఎంతో మందికార్డినర్లు బిషప్పులు పనిచేస్తూవున్నారు ఈమతాలన్నీ అహింస, ప్రేమ, శాంతివిలువలలో నమ్ముతాయి అయితే యథార్థంగాచూస్తే విశ్వశాంతిస్థాపనకై వీటిలో ఏదీ కూడా ప్రధానపాత్ర వహించుట లేదు. దురాక్రమణ చేసేముందుగా ఏదేశప్రభుత్వమూ పోపుతోముందుగా సంప్రదించుటలేదు- ఈ ప్రాపంచిక వ్యవహారాలలో పోపుకు అధికారాలున్నాయి ఏ దేశం భావించుటలేదు- ధర్మసంబంధమగు విషయాలు ప్రభుత్వ వ్యవహారాలు వేరువేరుఅని వారు భావిస్తున్నారు. మతసంస్థలు రాజకీయాలలోప్రముఖ పాత్రవహించుటలేదు; అంతేఅయితే బాగుండేది- కాని అంతేకాకుండా సమాజంపై వాటిప్రభావం చాల చెడుగాపడుతోంది

మతసంబంధమైన కార్యనిర్వహణకు ప్రజలు కొందరు పురోహితులను నియమించుకున్నారు- ప్రజలు ఒకపెద్ద దేవాలయాన్నినిర్మించి, పూజారుల జీవితనిర్వహణకు, పూజా సంబంధమగు కార్యములు కొనసాగించుటకు కొంతభూమిని దానం చేస్తున్నారు- విరాళాలు వసూలు చేస్తున్నారు- ఈమాత్రంచేస్తే ఇక దానితో మతముయొక్క తమకున్న బాధ్యతను నిర్వహించామనుకుంటున్నారు- ఆధ్యాత్మికప్రచారం చేయవలసినఅవసరం తమకుగలదనిభక్తులు భావించుటలేదు- ఈ బాధ్యతనువారు మతసంస్థలకు అప్పగించారు ఆపైన అమలుజరిపే అధికారులు చేయుచున్నదల్లా మూఢముగా ఆదరిస్తున్నారు. దీని వల్ల భక్తులలోగల ధర్మవిశ్వాసము మూఢమై నిర్వీర్యమయిపోయింది అధ్యాత్మికత పతనానికి నాస్తికులు కారణమని నేనుఅనలేను, మతమందు విశ్వాసముగలవారే తమ బాధ్యతలను కర్తవ్యాలను విస్మరించుట చేతనే మతాన్ని క్షీణింపజేశారు.

హిందూతత్వమందు మానవ జీవితాన్ని నాలుగుభాగాలుగా విభజించారు- అందులో ఒకటి వానప్రస్థాశ్రమం- మనకోర్కెలను వాంఛలను మనఅదుపులో ఉంచుకోవడం నేర్చుకోవాలని మనశాస్త్రాలు చెబుతున్నాయి. మతసంబంధమయిన విధి జరిపి మనిషి కుటుంబబాధ్యతలను స్వీకరిస్తున్నట్లుగానే, మత సంబంధమగు విధులనుజరిపి కొంతకాలం అనంతరం కుటుంబబాధ్యతలనుండి దూరం కావాలనికూడా మనశాస్త్రాలు చెప్పినవి- హిందూమతములో ఇదిఒక పరిపక్వతచెందిన భావము- అయితే నేడుదానిని ఎవరూ ఆచరించుటలేదు. భక్తులను హిందువులు దీనిగురించి శ్రద్ధగా ఆలోచించుటలేదు.

ఈ ఉదయం దేవాలయాన్ని దర్శించామని పళనికొండమీదకు వెళ్ళాను కొండమీదకు వెళ్ళేదారిని చూస్తే, భక్తులు కొన్నిమెట్లను, యాత్రికులు విశ్రాంతి తీసుకొనుటకు విశ్రామగృహాలను నిర్మించారు- కొండమీద పైకివెళ్ళే అక్కడ ఒక మిల్లుయజమాని ఒకపెద్దహాలును నిర్మించి, దానిపై తనమిల్లుపేరును పెద్దఅక్షరాలలోచెక్కించుకున్నాడు కాముకట్టించిన మెట్లమీదకూడా తాము అమరులమౌదామని ప్రజలు తమతమ పేర్లెక్కించుకున్నారు. మెట్లుకట్టించి, పందిర్లువేయించి తమకర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించామని భావిస్తున్నారు- వానప్రస్థాశ్రమాన్ని పునఃస్థాపించుట అవసరమనీ అదితమకర్తవ్యమనీ వారు భావించుటలేదు. దానినిగురించిఆలోచించడం మతాధికారుల పనేఅని వారనుకుంటున్నారు. కొద్దిరోజుల క్రిందటనే నాకవ్యాపారప్రకటన మాదానం- అందు శ్రీకృష్ణునిది అందమైనచిత్రము ఒకటిఉండెను ఆ చిత్రముక్రింద గోపాల్ బీడిఅని వ్రాసియుండెను. ఈవిధంగా దేవుణ్ణిబీడీతో జతపరచడం మంచిదాగా ఇలా చేయడం అధర్మంకాదా? అనిపించేను మిమ్మల్ని అడుగుతున్నాను- అంత పవిత్రమైనవాటిని దురుపయోగపరచుటకుకూడా ఎవరూ జంకుటలేదు. ఇట్టివానియందు తనకూ బాధ్యతగలదని ఏఆస్తికుడూ భావించుటలేదు నిజానికి ఆస్తికులు మతానికి ఎంతో అపకారంచేశారు. మతానికి నాస్తికులకంటే ఆస్తికులవల్లనే హెచ్చు నష్టం కలిగింది.

నేను తమిళనాడురాగానే ఇచ్చట నాస్తికత్వం వ్యాపిస్తోందనీ- అందుచేత నేనునాస్తికులను విమర్శించాలనీ ఇక్కడివారు నన్నుకోరారు. కానీ అలాచేయుటకుబదులుగా నేను ఆస్తికులనే విమర్శించాను నేను నాస్తికుడను కానుకనుక నాకు నాస్తికులను విమర్శించేహక్కులేదు నేను దేవుని నమ్ముతాను- కనుక నాతోటి దైవవిశ్వాసపరులను విమర్శించుటకు నాకు అధికారమున్నది. ఆస్తికుల అధర్మప్రవర్తనే నాస్తికత్వాభివృద్ధికి స్థానమిచ్చిందని నాదృఢవిశ్వాసము

మనంఅందరం స్వేచ్ఛగా దేవునిలోనమ్మికయుండి ఉన్నట్లయితే ఎవరూ నాస్తికులైయుండి ఉండేవారుకారు. నేడు మతసంస్థల కారణంగానే అధర్మంవ్యాపిస్తోంది మతసంస్థలద్వారా ప్రపంచంలో ధర్మప్రచారంజరగాలని ఆశించబడింది- వాటివల్ల అనతేమీ జరగలేదనికాదు కొంత ధర్మకార్యంజరిగింది ఒకవేళ అవిలాలా పనిచేసిఉన్నా నాకు వాటిపై చాలాఆక్షేపణఉండేది. వారు ధర్మాన్ని ప్రోత్సహిస్తున్నంత మాత్రానచాలదు దానివల్ల మన జీవితాలు ధార్మికంకాజాలవు. నా కొరకు భోజనంచేయమనీ- నిద్ర పొమ్మనీ ఒకవ్యక్తినినియమించి అతనికి ఉదారంగా వేతనమిస్తే నాఆకలి తీరినదా ఎలాతీరుతవి? అదేవిధంగా ధర్మమునుకూడా వేరొకరికి బదిలీ చేయలేము- నాకునేనే దానినిఆచరించాలి. నేనురెండువిధాలా విమర్శిస్తున్నాను. మొదటిది మతసంస్థలు తమకర్తవ్యాన్ని సరవేర్చలేదు రెండవది ఒకవేళ సరవేర్చినా అది మంచిదైయుండేదికాదు

ప్రభుత్వవిషయంలోకూడాఇంతే మనం కొద్దిమందిప్రతినిధులను ఎన్నుకొని వారిచేతుల్లో అధికారంఅంతా వదిలిపెడుతున్నాము. మనలను పాలించి మనకు వారుసేవచేయాలని మనమాశిస్తున్నాము ఆపైన వారు తమకర్తవ్యాన్ని సరవేర్చుటకు అధికారులతోకూడిన ఒకయంత్రాంగాన్ని ఏర్పరచారు ప్రజలు ప్రతినిధులను ఎన్నుకున్నతర్వాత ఇక తాము చేయవలసిందేమి లేదని భావిస్తున్నారు ధార్మికకార్యముల బాధ్యత మతసంస్థలపైన పరిపాలన బాధ్యత మనంఎన్నుకున్న ప్రతినిధులపైనావేసి- ఇక మనంచేయవలసినదేమి లేదనుకుని ఊరుకున్నాము జీవితంలో ఆనందదాయకమగు వాటిని అనుభవించుటే ఇకమనపనిఅని మీరనవచ్చు. కానిమనం మనసౌఖ్యానికిగలబాధ్యత ఇతరులపై పెట్టాము గనుక నేడు మనంసుఖంగాలేము ప్రభుత్వంపై జరుగు హెచ్చువిమర్శ అది చక్రమంగా తనవిధులను సరవేర్చుటలేదని ఒకవేళ అది అత్యధికంగా తనబాధ్యతలను సరవేర్చినా నేను అభ్యంతరపెడతాను పరిపాలనకుగాని, ప్రార్థనకుగాని, భక్తికిగాని, ఆలోచనకుగానిగల బాధ్యత అంతా విశిష్టుండుపైనో జయువారు జీవించుటకు ఇకఆశయము ఉండబోదు- వారు జీవితరసాన్నే కోల్పోతారు- తమ జీవితాలలోని విషాదఘట్టం ప్రజలింకా తెలుసుకోలేదు- అంతేకాక పల్లెపల్లెకాలినడకను తిరుగుతూనే నాందుకిలా కష్టపడాలనివారుననే అడుగుతున్నారు. భూమి పునర్విభజనచేయమని ప్రభుత్వంపై వత్తిడితెస్తే పనిజరగదాఅని వారంటారు- "మనం ఈపనిచేయుటకే మనప్రతినిధులను ఎన్నుకున్నాం గదా- అలాంటప్పుడు మీకెందుకీ బాధ అంటారు- సంఘసేవచెయ్యడం అవసరమని ప్రజలు భావించకపోవడమేకాకుండా ఇతరులు తమ సేవచెయ్యబోతే దాన్కి అడ్డుతగులుతారు.

ఈవిధమైనదృశ్యం ఒక్క ఇండియాలోనేకాక, మొత్తంప్రపంచమంతామనకు కనబడుతుంది- ఇంగ్లండును ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లంటారు అయినా ఇంగ్లండుయొక్క ప్రజాస్వామ్యప్రభుత్వము తుదిపట్టుపై దండెత్తింది- తమదేశ ప్రభుత్వవిధానానికి వ్యతిరేకంగా ఎంతోమంది ప్రజలు ఆందోళనజరపడం శుభసూచకమే- వారుఆందోళనజరిపారేగాని, దాడిని అవలేశపోయారు రాబోయే ఎన్నికలలో ఈవిధానం యెడ తమకుగల వ్యతిరేకతను తెలుపగలమని వారంటారు- అంతేగాని నేడుజరుగుచున్న అన్యాయాన్ని లేక వచ్చేఎన్నికలవరకూ జరుగు అన్యాయాలను వారునిరోధించలేరు. కొద్దిమందిచేతుల్లో ప్రభుత్వ పరిపాలనా బాధ్యతఅంతా మనంవదిలినప్పుడు ఫలితం ఇలాగేఉంటుంది- రష్యాగాని, చైనాగాని, అమెరికాగాని ఎక్కడయినా పరిస్థితి ఇలాగే వుంది. ఇండియాలో సాధారణ ప్రజానీకం ఇంకా అజ్ఞానంలో ఉన్నారుగనుక, ఇంగ్లండులోవున్న రాజకీయచైతన్యం లేకఇక్కడిస్థితి మరింత అధ్వాన్నంగావుంది- మన బాధ్యత ఇతరులమీద వదలిపెడుచేత మనము పనికిమాలినవాళ్ళమవుతున్నాము- ఎవరికివారు తమను తాము పరిపాలించుకోవాలనీ, తమ నిత్యజీవితంలో ధర్మాన్ని ఆచరించాలనీ సర్వోదయాకోరుతోంది.

(17-11-1956. పళని)

---

### ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణశాలల సాంస్కృతికయాత్ర

సహాయార్థమై బిలహరీ బాలికల హైస్కూలులో 17 శుక్రవారం ఉదయం 9-30 గంటలకు రత్నకీర్తన చిత్రం చూపబడుతుంది.

### నవరత్న ద్వారా తిరిగి సంపూర్ణ ఆరోగ్యమును పొందుడు

నవరత్నముల శక్తిని, దాని వాతధ్వంసకత ఉపయోగించుట, పురాతన ఆయుర్వేద శాస్త్రము సాధించిన ఘనవిజయము.

ఈ రెండు విషయములు ఒకే దానిలో మిళితమయి ఉన్నవి.

కవిరాజ్ పండిత్
దుర్గాదత్త శర్మ
వైద్య వాచస్పతి.

ప్రపంచప్రఖ్యాత "నవరత్న కల్ప" కనిపెట్టిన వారు

### నవరత్న కల్ప

పత్రి, వైడూర్య, గోమేధిక, పుష్యరాగ, మరకత, మాణిక్య, ఇంద్రనీల, ప్రవాళ మౌక్తికములను, నవరత్నములు కలిసి విషమపరిణామము కానిది మరియు జరా చేయుట్టిబొమ్మకు; దీర్ఘవ్యాధుల నిర్మూలనకు; నరముల బలహీనత, అజీర్ణత, పుండులు, మతిమరపు, గుండెజబ్బు మొలలు ఉబ్బసము, అతిమూత్రవ్యాధి

ఇతర వివరములకు వ్రాయండి

మేనేజరు.
నవరత్న కల్ప
ఫార్మసి
జలంధర్ సిటీ (ఇండియా)
క్లెయిమ్స్: నవరత్న!

### ఎన్నికలలో పోలింగు సమయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8

లోకసభకు, ఆంధ్ర శాసనసభ (తెలంగాణా ప్రాంతానికి మాత్రం)కు జరుగబోయే సాధారణ ఎన్నికలు పోస్టుబాక్సు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలకు తప్ప మిగతా నియోజకవర్గాలకు పోలింగు వుదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటలవరకును, మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంకాలం 5 గంటలవరకును జరుగుతుంది.

### తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డులో నియమింపబడిన సభ్యులు

ఎ. సి. సుబ్బారెడ్డి, ఎం. ఎల్. ఏ., నెల్లూరు, అలపాటి వెంకట్రావయ్య, ఎం. ఎల్. ఏ, తెనాలి. బి. జి. పి ఎస్ వరదరాజులు, ఎం. ఎల్. ఏ, విశాఖపట్నం, కృష్ణరావు భూపాల్, గద్వాల రాజా- శ్రీ ఆర్. అనంతరావు, చేబులాడ మంత్రిగారు ధర్మకర్తలను ప్రభుత్వం నియమించింది. వీరిజాబితా 26 వ తేదీ వరకు అధికారంలో వుంటారు.

### ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి

మంత్రి జె. వి. నరసింహారావుగారు ఫిబ్రవరి 19 నుండి 20 వరకు మెదక్ జిల్లాలో పర్యటిస్తారు.


అందమైన దుస్తులు:
భారతీయ అనుభవజ్ఞులు
చేనేత పనివారలచే తయారుచేయబడి
మంచినాగరికత కలిగి చాలాకాలము మన్ని
చూచుటకు అందముగా నుండునట్టి
దుస్తులు

అపరూపమైన ప్రదర్శన
దర్శించండి
చేనేత ప్రదర్శనశాలవద్ద
అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము
హైద్రాబాదు.
అఖిలభారత చేనేత సంఘము
పబ్లిక్-రిలేషన్ ఆఫీసు:
జనరల్ పోస్టాఫీసు లేక్ హైద్రాబాద్- [ప]
AD. 56/179-

A. B. C. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి పాత్రలు.
మిక్కిలి పరమమైన ధరలు: హోల్‌సేల్ ధరలకు
కాంటాక్టు వ్రాయండి.
ఏ సియన్ బ్రైకిక్స్ కాంపోనెంట్స్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారుచేయువారు.
61, యారవాడ, పూనా-6.




ప్రాప్తిస్థలు:
మెసర్స్: పటేల్ అండ్ కంపెనీ 141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
,, యల్. దినకర్‌లాల్, బజారాఘాట్, హైద్రాబాద్.

కుష్ఠు, బొల్లి
మేహపాద, దగులకు గ్యారంటీ చికిత్స
గ్యాటలాగు
జి.వి.రెడ్డి అండ్ కో రిజిస్టర్డ్ సలహా
"భాస్కరాశ్రమము" ఉచితం.
హెడ్ ఆఫీసు. గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.
బ్రాంచి. గాంధీనగర్ బెజవాడ.



తేదీకొరకు ఎదురు చూడండి.
ఒక గొప్ప పౌరాణిక గాథ
పెండి తెలుగుమీదకు
మిమ్ములను
ఆనందపరచుటకు వచ్చుచున్నది
★
జంటనగరములలో
మీ అభిమాన
థియేటరులయందు
(Cima)

★
తారాగణం:
* నాగయ్య
* పుష్పవల్లి
* రఘురామయ్య
* రమణారెడ్డి
* సూర్యకళ
మొదలగువారు.
★
నవయుగ రిలీజ్.
(తెలుగు)

# ఇండియాలో జనరల్ ఎన్నికలు

ఇంకో నెలరోజుల్లో దేశంలో జనరల్ ఎన్నికలు జరుగుతాయి- స్వాతంత్ర్యప్రాప్తి అనంతరము ఇండియాలో జనరలు ఎన్నికలు జరగడం ఇది రెండోసారి- ఈ ఎన్నికల ద్వారా లోక్‌సభకు 494 మంది సభ్యులను, రాష్ట్ర శాసన సభలకు 2,906 మంది సభ్యులను ఎన్నుకోడ మౌతుంది-

జమ్ము - కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ఎన్నిక శాసనం వర్తింప జేయబడింది ఈ రాష్ట్రం తాలూకు శాసన సభ్యులు లోక్‌సభకు ఆర్గురు ప్రతినిధులను ఎన్నుకొంటారు; రాష్ట్రపతి వీరిని లాంఛనప్రాయంగా నామినేటు చేస్తారు.

ఆంధ్ర - ప్రదేశ్ శాసనసభలో పాత ఆంధ్రరాష్ట్ర శాసనసభకు చెందిన 196 మంది సభ్యులున్నారు వచ్చే ఎన్నికలలో తెలంగాణా ప్రాంతం నుండి మాత్రము రాష్ట్ర శాసనసభకు 105మంది కొత్త సభ్యులు ఎన్నుకోబడతారు పాత ఆంధ్రరాష్ట్ర శాసనసభకు చెందిన సభ్యులు, దేశంలో మళ్ళీ జనరలు ఎన్నికలు జరిగే వరకూ, అనగా 1962 వరకూ శాసనసభలో సభ్యత్వము వహిస్తారు అయితే లోక్‌సభకు మాత్రం జనరల్ ఎన్నికలు ఇతర ప్రాంతాలతోపాటే ఆంధ్ర దేశ్ అంతటా జరుగుతాయి-

లోక్‌సభకు ఎన్నుకోబడే 494 మంది సభ్యులలో షెడ్యూల్డు కులాలకు చెందినవారు 76 మంది షెడ్యూల్డు జాతులకు చెందినవారు 31 మంది ఉంటారు లోక్ సభలో ప్రస్తుతం - షెడ్యూల్డు కులాలకు చెందిన సభ్యులు 72మంది, షెడ్యూల్డు జాతులకు చెందిన సభ్యులు 26 మంది ఉన్నారు- దేశం మొత్తంమీద లోక్ సభ తాలూకు నియోజక వర్గాలు 403 ఉన్నాయి. వీటిలో ద్విసభ్య నియోజకవర్గాలు 91, ఏకసభ్య నియోజకవర్గాలు 312.

మొత్తం 16 ఏకసభ్య నియోజక వర్గాలు షెడ్యూల్డు జాతులకు కేటాయించబడ్డాయి- వీటిలో నాలుగు బీహారులోనూ, నాలుగు బొంబాయిలోనూ, మూడు మధ్యప్రదేశ్‌లోనూ, రెండు ఒరిస్సాలోనూ, అస్సాము రాజస్థానులలో చెరొకటి, మణిపూర్‌లో ఒకటి ఉన్నాయి, పునర్వ్యవస్థీకృతమైన 13రాష్ట్రాలతాలూకు శాసనసభలకు 2,354 నియోజక వర్గాల నుండి మొత్తం 2,906మంది ప్రతినిధులు ఎన్నుకోబడతారు.

ఈసారి జనరలు ఎన్నికలు 1951-52 లో జరిగిన ఎన్నికలకంటే పెద్దఎత్తున జరుగుతాయి జనాభాలో నగం మంది అనగా సుమారు 19 కోట్ల 30 లక్షలమంది వోటు చేయడానికి అర్హులు. ప్రజాస్వామ్య సూత్రాల ననుసరించి వీరు తమ ప్రాతిపదిక హక్కులలో ఒకటి. అయిన వోటింగు హక్కును వినియోగించుకుంటారు. 1951-52 వ సంవత్సరపు ఎన్నికలలో జరిగిన విపర్యాసాలకూ, ఈసారి జరిగే విపర్యాసాలకూ రెండు అంశాలలో తప్ప యితర విషయాలలో తేడా భూమీ ఉండదు. ఈసారి ఎన్నికలలో వోటింగు ఫిబ్రవరి 24, మార్చి 14వ తేదీల మధ్య 19 రోజుల గడువులో పూర్తి చేయబడుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లోని హిమ పాంతాలలో నూ, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని హిమాలయ ప్రాంతాలలోను తప్పితే దేశంలో తక్కిన అన్నిచోట్ల ఎన్నికలు ఒకే గడువులోగా పూర్తి అవుతాయి. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండడంవల్ల పై ప్రాంతాలలో మాత్రం వోటింగు ఏప్రిల్, మే నెలలలో జరుగవచ్చు.

పోతేలోక్ సభకు, 'రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు ఏకకాలములోన జరుగుతాయి. ప్రతీ పోలింగు స్టేషనులోనూ రెండు పేర్వేరు విభాగాలు ఉంటాయి ఒక విభాగము లోక్ సభకు, రెండో విభాగము రాష్ట్ర శాసన సభకు ప్రత్యేకింపబడుతుంది. 1951-52 లో 1,96,084 పోలింగు స్టేషనులను వెలగొల్పగా, ఈసారి 2 లక్షలకుపైగా పోలింగు స్టేషనులనునెలకొల్పడమౌతుంది.

ప్రజాస్వామ్య రాజ్యములో ఎన్నికలు స్వేచ్ఛగా న్యాయబద్ధంగా జరగాలన్నది ప్రాతిపదిక నీతి సూత్రం.

ఎన్నికలలో వోటింగు రహస్యముగా జరిగేటట్టు చూడడం ముఖ్యావశ్యకం. భీతి వశ్యవసానాలకు తావివకుండా ప్రజలు యిష్టానుసారం వోటు చేయడానికి దీనివల్ల అవకాశం లభిస్తుంది. ఈవిధంగా బ్యాలటుపెట్టె ప్రజాస్వామ్యానికి చిహ్నము వంటిదని చెప్పవచ్చును.

కిందటి జనరలుఎన్నికలలో 4 35 లక్షల బ్యాలెటు పెట్టెలు వాడగా, యీసారి ఎన్నికలలో 28 75 లక్షల బ్యాలెటు పెట్టెలు వినియోగింపబడనున్నుతుంది. ఈ పెట్టెలన్నీ ఉక్కుతో తయారు చేయబడతాయి. ఈసారి ఎన్నికలలో కిందటిసారి వాడినట్లు కొయ్య పెట్టెలేవీవాడరు బ్యాలెట్ పెట్టెల భద్రత విషయంలో అనుమాన లేశంకూడా కల్గడానికి ఆస్కారమివ్వకూడదు. ఎందుకంటే అట్టి అనుమానం కల్గినాడు ప్రజలకు ఎన్నికలలోన నమ్మకం సడలిపోతుంది ప్రజల విశ్వాసం ఎంత మేరకు సన్నగిలిపోతే, అంతమేరకు ఎన్నికలు విఫలమైనట్లే పరిగణింపవలసి ఉంటుంది. అందువల్ల భద్రతకు విమాత్రం భంగం కలగకుండా బ్యాలెటు పెట్టెలను తయారించడానికి తగు జాగ్రత్త వహించబడమైంది.

అసెంబ్లీలతాలూకు బ్యాలెటు పెట్టెలకు గోధుమరంగు, లోకసభ తాలూకు బ్యాలెటు పెట్టెలకు ఆకుపచ్చరంగు వేయబడుతుంది. ప్రతి నియోజక వర్గంలోనూ ఎంతమంది అభ్యర్థులు పోటీ చేస్తారో అన్ని బ్యాలెట్ పెట్టెలు పోలింగు స్టేషన్‌లలో సర్వాటు చేయబడతాయి ప్రతి అభ్యర్థికి ఒకపెట్టె కేటాయింపబడుతుంది. పెట్టె లెలువల అభ్యర్థి తాలూకు సంకేతం అతను లేదా ఆమెయొక్క పేరు వ్రాయబడి ఉంటాయి పెట్టెలపలివైపునకూడా అభ్యర్థి సంకేతం చిత్రింపబడి ఉంటుంది.

## పార్టీల సంకేతాలు

ఎన్నికల కమిషను నాలుగు పార్టీలను అఖిల భారతపక్షాలుగా గుర్తించింది. అవి ఇవి - భారత జాతీయ కాంగ్రెసు, ప్రజా సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, ఆలిండియా భారతీయ జనసంఘం,పదకొండు పార్టీలు రాష్ట్రీయ పక్షాలుగా గుర్తించబడ్డాయి. కిందటి జనరలు ఎన్నికలలో పడ్డ మొత్తం వోట్లలో నూటికి 3వంతులకు తక్కువ కాకుండా వోట్లు సంపాదించిన పార్టీలు మాత్రమే అఖిల భారత పార్టీలుగా గుర్తించబడ్డాయి. ఈ జాతీయ పక్షాలకు కేటాయించిన సంకేతాలు వరసగా ఇవి కాడికిపూన్చిన ఎడ్లజత, గుడిసె కర్రలు, కొడవలి, దీపం. రాష్ట్రీయ పార్టీలకు కేటాయించిన సంకేతాలివి - ఏనుగు, నిల్చున్న సింహం, విల్లమ్ము గుర్రం, రాట, ఉదయభానుడు, సైకిలు, కోడిపుంజు, మనుష్యహస్తం, పార, కొలిమిలో భగ్గు మనేవాడు, నిచ్చెన. వోటరు చేయవలసిన పని అల్లా ఏమిటంటే తాను వరించిన అభ్యర్థి తాలూకు పెట్టె ఎక్కడ ఉందో చూసి, తన బ్యాలెటు కాగితాన్ని కత్తరించకుండా ఆ పెట్టెలో వెయ్యడం ఈ పద్ధతి వల్ల పెట్టెపైనఉండే సంకేతాన్ని బట్టి అది ఫలానా అభ్యర్థికి చెందినదని తెలుసుకోడానికి అవకాశం కలుగుతుంది పొరపాటు పడడానికి ఆస్కారముండదు నిరక్షరాస్యులైన వోటరుకూడా ఇతరుల సహాయంతో నిమిత్తం లేకుండా తానుఎన్నుకొన్న అభ్యర్థి తాలూకు పెట్టెను యిట్టే గుర్తుపట్టే తన వోటును సమోదు చేయవచ్చును. ఈ పద్ధతివల్ల ఎంతో కాలంకూడా కలిసివస్తుంది కొగితం కలం ఉపయోగించేపద్ధతికంటే యీ పద్ధతే అనేకరెట్లు తేలిక. దేశంలో వోటర్ల సంఖ్య ప్రస్తుతం 19 కోట్ల 30 లక్షలు

జనాభా పెరుగుదలకు అనుగుణముగా వోటర్ల సంఖ్యకూడా పెరిగింది కిందటి ఎన్నికలలో కంటే యీ ఎన్నికలలో వోటర్ల సంఖ్య నూటికి 5 వంతులు అధికం

దేశమంతటా ఎన్నికల నిర్వహణకు సుమారు పది లక్షలమంది ఆఫీసర్లు నియమింపబడతారు కిందటిసారి దేశంలో జనరలు ఎన్నికలు జరిపింపడానికి న్యాయబద్ధముగా స్వేచ్ఛగా సర్వులూ వోటు హక్కును వినియోగించుకునేట్టు చూడడానికి 10 కోట్లు ఖర్చు అయింది. కిందటిసారి దేశంలో ఎన్నికలు జరిగిన విధానంచూసి ప్రపంచం అచ్చెరువు పొందింది. నిరక్షరాస్యులైన లక్షలాది వోటర్లు అసాధారణమైన క్రమశిక్షణ ప్రదర్శించారు. ఎన్నికలు ఎంతో శాంతియుతంగా క్రమబద్ధంగా సాగిపోయాయి- కచ్చే జనరలు ఎన్నికలుకూడా కిందటిసారి జరిగిన ఎన్నికలవలెనే జయప్రదం అవుతాయనడానికి సందేహం లేదు శాంతియుతంగా క్రమబద్ధంగా స్వేచ్ఛగా యీ కార్యక్రమం సాగిపోయిఎన్నికలకు ఒక కొత్త వరవడి ఏర్పడగలదని విశ్వసించవచ్చును.

# స్థానిక ఎరువుల సద్వినియోగం

వివిధశాస్త్రాలకుచెందిన 30 మంది ఉద్యోగులు, గ్రామీణప్రాంతాలలో దొరికేచెత్తా, చెదారంతో కంపోస్టును తయారుచేసే విధానాలలో ఢిల్లీలో శిక్షణ పొందుతున్నారు- వీరిశిక్షణ నేటితో పూర్తిఅవుతుంది కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖవారు ప్రారంభించిన 3 ఎరువులపథకాలకింద యీ శిక్షణ కార్యక్రమం నిర్వహింపబడుతోంది. శిక్షణపొందుతున్న ఆఫీసర్లబట్టలో ఇదరుండవచ్చు; ఇదేచివరిదికూడాను.

గ్రామాలలో లభ్యమయే దోహద పదార్థాలతో మేలిరకం, ఎరువులను విరివిగా తయారుచేయడం, గ్రామ పంచాయితీలలో దొరికేమానవఅమేధ్యంతో కంపోస్టుఎరువును తయారు చేయడం, పచ్చిఎరువును పెద్దఎత్తున తయారుచేయడం వ్యవసాయశాఖ వారియెరువుపథకాలముఖ్యలక్ష్యాలు

మొదటిజట్టుఆఫీసర్లశిక్షణకిందటి వారమే పూర్తిఅయింది. అనేక రాష్ట్రాలనుండి యీ ఆఫీసర్లు వచ్చారు- ముగ్గురు కాశ్మీర్‌నుండి, ఒకరు ఈశాన్యసరిహద్దు ఏజెన్సీనుండి ఇద్దరు హిమాచల్‌ప్రదేశ్‌నుండి, ముగ్గురు పంజాబునుండి, 'ముగ్గురు రాజస్థాన్‌నుండి, రేగుగు ఉత్తర ప్రదేశ్‌నుండి, నలుగురు మద్రాసునుండి, 3గురు ఒరిస్సానుండి, ఆరుగురు మధ్యప్రదేశ్‌నుండి, ఇద్దరు అస్సాంనుండి, ఒకరు బొంబాయినుండి, ఒకరు కేరళనుండి, ఒకరు మైసూరు నుండి, 5 గురు బీహారు నుండి, ఇద్దరు ఆంధ్ర నుండి, ఒకరు ఢిల్లీనుంచివచ్చారు

తర్ఫీదుపొందుతున్న ఉద్యోగులు, అలిపూర్ జాతీయపరిశోధన కార్యక్రమప్రాంతంలోని ముకాల్ల బ్లార్ సంగల్ తక్కోనగ్రామాలను సందర్శించారు- ఆగ్రామాలలో గొడ్లపేడను పోగుచేసి నిల్వచేయడానికి అవలంభిస్తున్న మేలిరకం విధానాలనువారుపరిశీలించారు ఓఖ్లా వద్ద మురుగు వినియోగవిధానాన్ని, మురుగును ఎరువుగావాడి సాగుచేస్తున్న ప్రాంతాలను సందర్శించారు- రాంపూర్ వద్ద మృతపశువుల్లో బరాల వినియోగకేంద్రాన్నికూడా చూశారు; ఆకేంద్రంలో ఎముకలను పొడిచేసేవిధానాన్ని అక్కడున్న యంత్రాలనూ వారుపరిశీలించారు.

గ్రామీణప్రాంతాలలో దొరికే రకరకాల చెత్తాచెదారాలతో ఎరువులనూ, కంపోస్టులనూ తయారు చేయడంగురించి సిద్ధాంతపరిజ్ఞాన ఉపన్యాసాలుకూడా యిప్పించడం జరిగింది.

ఈఆఫీసర్లు ఢిల్లీలో శిక్షణపొందిన అనంతరం,తమతమరాష్ట్రాలకు తిరిగి వెళ్ళి, అనుభవైనచోట్ల కంపోస్టు ఇన్‌స్పెక్టర్లకు శిక్షణఇచ్చేనిమిత్తం ఏర్పాట్లుచేస్తారు ఇన్‌స్పెక్టర్లనుముప్పుదై దేనిమందిని కలిపి ఒకజట్టుగాఏర్పాటుచేసి,జట్లుజట్లుగాశిక్షణయిస్తారు కంపోస్టుఇన్‌స్పెక్టర్లుశిక్షణపొందిన అనంతరం, తమతమబ్లాకులకు తిరిగి వెళ్ళి, కొంతమందిరైతులకు ఎరువులతయారీలో శిక్షణయిస్తారు 30 ఏసిమందిరైతులను యొక జట్టుగా ఏర్పాటుచేసి,ఒక్కొక్కజట్టుకు విడివిడిగా శిక్షణయివ్వడమౌతుంది- రైతులతర్ఫీదు మేలోప్రారంభమై జూన్‌మాసాంతంతో సమాప్తమౌతుంది- ఈవిధంగా 60,000 మంది రైతులకు శిక్షణయివ్వాలని సంకల్పించబడింది ఒక్కొక్కగ్రామంనుండి లేదా రెండనిగ్రామాలకుకలిపి ఒక రైతును ఎంచుకోవడం అవుతుంది. వీరు తర్ఫీదుపొంది స్వగ్రామానికి తిరిగివచ్చి, ఇరుగుపొరుగువారికి మేలిరకం కంపోస్టు తయారుచేయడం నేర్పుతారు.

# ★ వారఫలములు ★

## శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

10-2-1957 ఆదివారము నుండి 16-2-57 శనివారము వరకు

గ్రహగతి: మేషములో కుజుడు-వృషభములో కేతువు- కన్యలో గురుడు- వృశ్చికములో శని, రాహువులు- మకరములోబుధ, శుక్రులు 12 వంతు రవి, కుంభములో 12 నుంచిరవి- వృషభ, మిథున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడును సంచరించెదరు.

**మేషం.**

అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈవారము వ్యయములో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది శత్రువులు నశించిపోతారు- కార్యక్రమాదము, తీవ్రతరమైన దుఃఖము, అవమానము సంభవించగలవు- 12 వరకు కార్యజయము ప్రదముగా నరవేరుతవి- 12 నుంచి ఆరోగ్యము బాగుపడుతుంది- 11,12 తేదీలుమంచివి- అశ్విని- ఉత్సాహభంగము- 14 ఇష్టమిత్రగోష్ఠి శ్రమ పీడ భరణి- అకారణశత్రుత్వము, 10 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము- 14 బంధుదర్శనము నీటికిసంబంధించిన వస్తులాభము- ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తునందర్శనము కృత్తిక- స్వశ్రీ సౌఖ్యహాని- 10 బంధుదర్శనము ధనసిక్కచ్చి- 14 బంధుదర్శనము శ్వేత వస్తులాభము 15 ఇష్టమిత్రగోష్ఠి ప్రయాణము

**వృషభం:**

కృత్తిక 2,3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పా.

ఈవారము సుఖముగోప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది- సంతోషప్రదమైన కాలము- కార్యములు జయప్రదముగా నరవేరుతవి- సౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది- కానివ్యయము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- క్లేశము, భయము సంభవించగలవు- 12 వరకు ఆరోగ్యము 12 నుంచిదరిద్రదశ- 15,16 తేదీలుమంచివి- ఆర్ద్ర-మిత్రజనవళ కార్యానుకూలత- 12 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 16 బంధుదర్శనము- ధనలాభము ఇష్టమిత్రగోష్ఠిస్వేచ్ఛావిహారము- పునర్వసు-నూతన కార్యారంభము- 12 బంధుదర్శనము అధికవ్యయము- 16 బంధుదర్శనము అన్యస్థలనివాసము

**తర్కటకము:**

పునర్వసు 4వ పా,పుష్యమి,ఆశ్లేష.

ఈవారము ప్రమోదముతోప్రారంభము లాభముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము- కాన్లేశము వ్యసనము, ఆరోగ్యము, పీడ, ఆపద, ధననాశము, హాని సంప్రాప్తమవుతవి- 13 వ తేదీ మంచిది- పుష్యమి-యత్నీకృత కార్యసాధనము- 13 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము- ఆశ్లేష-నూతన కార్యనిర్మాణము- 13 బంధుదర్శనము సాధుజనసందర్శనము- ఇష్టమిత్రగోష్ఠి మత్తు

**సింహం:**

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈవారము లాభముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- లాభప్రదమైనకాలము- అభరణప్రాప్తి యుండగలదు- కాని కలహము, క్లేశము, ఎడతెగనివ్యయం అనారోగ్యము సంప్రాప్తమవుతవి- 12 వరకు శత్రునాశము- 12 నుంచి ప్రబలఅనారోగ్యము- 10,11 తేదీలు మంచివి- మఘ-పరిస్థితులుమారుట- 14 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ వివాదపుష్య-ఆకస్మిక ధనవ్యయము- 10 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి- 14 బంధుదర్శనము మృదుమధుర పదార్థభక్షణము ఇష్టమిత్రగోష్ఠి శరీరశ్రమ ఉత్తరాషాఢ-ఈప్సిత కార్యవిఘ్నము- 10 బంధుదర్శనం ధనవ్యవహారములో ఆలోచన- 14 బంధుదర్శనము శుభవార్తా వినంగి 15 ఇష్టమిత్రగోష్ఠిఉల్లాసము

**కన్య:**

ఉత్తర 2, 3,4 పా.
హస్త, చిత్త, 1, 2 పా

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది. కలహము, భీతి, దరిద్రదశ. త్రిపుట సంప్రాప్తమవుతవి, ఇట్లున్నా సుఖం ఇనుముడించియుంటుంది- సంపద్యోగము కొనసాగుతుంది- 12 వరకు చిత్తచాంచల్యము 12 నుంచి శత్రునాశము- 11,12 తేదీలుమంచివి. హస్త-అనవసర ధనవ్యయము 11 ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాదరణము- 15 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు-చిత్త-దుష్టవార్తాశ్రవణము- 11 బంధుదర్శనము ధనలాభము- 15 బంధుదర్శనము వక్తక జనస్నేహము, 15 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము

**తుల:**

చిత్త 3,4 పా., స్వాతి,
విశాఖ 1, 2, 3 పా

ఈవారము వ్యయముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- కలహప్రాబల్యము- ప్రబలమైనహాని, దుఃఖము సంప్రాప్తమవుతవి- ఇట్లున్నా శుభయోగము ఇనుముడించియుంటుంది 12 వరకులోకులచేతిలో చులకనయగుట 12 నుంచి సౌఖ్యాంధల్యము- 13,14 తేదీలు మంచివి. స్వాతి-నూతన వ్యాపార ప్రయత్నము- 12 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము 16 బంధుదర్శనము శుభకరపు ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము. విశాఖ-ఆకస్మిక రాజనన్మానము- 12 బంధుదర్శనము మనోవైకల్యము- 16 బంధుదర్శనము మానసోల్లాసము.

**వృశ్చికం:**

విశాఖ 4 వ పా-అనూరాధ,జ్యేష్ఠ.

ఈవారము లాభముతోప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము, లాభము ఇనుముడించియుంటుంది కానివ్యయము ఎడతెగకుండా ఉంటుంది- కాని ఆపదసూచనలు, భయాందోళనలు సంభవించగలవు. 12 వరకు సంపద్యోగము- 12 నుంచి లోకులచూపులో కేలికతనము 10,15,16 తేదీలుమంచివి- అనూరాధ-సంగీతసాహిత్యాదికళలయందభిరుచి- 13 ఇష్టమిత్రగోష్ఠి తాందర మాటలు. జ్యేష్ఠ-స్వాధికారాభివృద్ధి 13 బంధుదర్శనము చపలత్వము- ఇష్టమిత్రగోష్ఠి అతినిద్ర.

**ధనుస్సు:**

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1పా.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభించి లాభముతో అంతమవుతుంది- లాభప్రదమైనకాలము అదృష్టము కలసివస్తుంది, సంతోషము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని ధననష్టము, శోకము, హాని, వైకల్యము సంప్రాప్తమవుతవి-- 12 వరకుభీతి- 12 నుంచి సంపద్యోగము- 10, 1 తేదీలు మంచివి. మూల-ప్రయత్నములో కార్యసాధనము- 14 ఇష్టమిత్రగోష్ఠి బంధవ్యవహారములు. పూర్వాషాఢ-బంధకులైనమిత్రులవల్ల మోసము- 10 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము- 14 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము- ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలనశ్రమ- ఉత్తరాషాఢ-కించిద్ధనలాభము, 10బంధుదర్శనము ధనవిషయమైప్రయత్నం- 14 బంధుదర్శనము సత్కధాశ్రవణము, 15 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము.

**మకరం:**

ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం ధనిష్ఠ 1,2 పా.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది- సంతానశ్రేయస్సు ఇనుముడుతుంది- లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది- ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని శత్రుభీతి, నిర్బంధపరిస్థితి క్లేశము సంప్రాప్తమవుతవి. 12 వరకు స్థానచలననూతనలు 12 నుంచిభీతి, 11,12,13,14 తేదీలు మంచివి- శ్రవణం- రాజకీయవ్యవహారభీతి- 11 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 15 బంధుదర్శనము క్రయవిక్రయ నిపుణత్వము, ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. ధనిష్ఠ-ధనవిషయమైప్రయత్నము- 11బంధుదర్శనము ధనలాభము- 15 బంధుదర్శనము శుభవార్తలనువినుట, 16 ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము.

**కుంభం:**

ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూర్వాభాద్ర 1, 2, 3 పా.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము- విశ్వర్యయోగము కొనసాగుతుంది- కాని ఆరోగ్యము బాగుండదు ప్రబలప్రబలమైన వైరము మైనహాని సంభవించగలవు, 12 వరకు వ్యయము 12 నుంచి స్థానచలననూతనలు- 13,14,15 తేదీలుమంచివి- శతభిషం- రాజకీయవ్యవహారజయం 12 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము- 16 బంధుదర్శనము నవీన కార్యప్రయత్నములు, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసౌఖ్యము పూర్వాభాద్ర-యత్నీకృత కార్యదీక్ష, 12 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము. 16 బంధుదర్శనము సంగీత నరననల్లాపములు

**మీనం:**

పూర్వాభాద్ర 4 వ పా,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతోఅంతమవుతుంది సుఖప్రదమైనకాలము, సంతోషము ద్విగుణీకృతముగా ఉంటుంది- ఆరోగ్యము బాగుంటుంది- కాని కుటుంబ అరిష్టము, సంతాపము, ఎడతెగని వ్యయము సంప్రాప్తమవుతవి- 12 వరకు పరిపూర్ణారోగ్యము 12 నుంచి దుఃఖాభాగ్యములు, 15, 16 తేదీలు మంచివి- ఉత్తరాభాద్ర- నవీన కార్యచింత- 13 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినపని చెడుట- రేవతి-విచిత్రకార్యదర్శనము- 13 బంధుదర్శనము పుణ్యక్షేత్రాదరణ- ఇష్టమిత్రగోష్ఠి, అధికవ్యయము

స్వీచ్:

# అమృత మొలికించి

రచన శ్రీ బి. ఎస్. రాజారెడ్డి

ఇంట్లోపనుకుని పత్రిక చదువుకుంటున్నా, ఎవరో వచ్చినట్లుంటే పత్రికలోనుంచి తొంగిచూశాను తీరా చూస్తే 'అమ్మగారు న్నారా రాయనా!' అంటూ లోపలప్రవేశిస్తుంటే, యోగానంలో తేనె చిలకరించుచున్నట్లు నాకువచ్చిన తుగనోట్లోకొచ్చి తుపుక్కున ఉమ్మివయాలనిపించినంత పని, 'అమ్మో! శాస్త్రివచ్చాడే!' అని పత్రిక బల్ల మీదపడేసి శాస్త్రి ముఖంచూడకుండా పైటకు వెళ్ళబోయా! ఎందుకు నాయనా అంతకోపం? ఇవ్వాళతో నీకోరిక నెరవేరింది, కూతోళ్ళ మధుర వీణాపాణిని- సుందరిచూచి వచ్చానంటూ నవ్వుతుంటే ఇంట్లోనుంచి అమ్మవచ్చింది ఇంకా పైటకుఅడగుపడలా మెల్లగావచ్చి కుర్చీలో జేర్లబడ్డ- ఈ శాస్త్రిలుతో విసుగుబుట్టిపోయింది ఇంతవరకూ యితను పొగడని సంబంధముంటూలేదు మా నాన్న అమ్మ విన్నంతఓపిగ్గా నేను వినలేకపోతున్నా- ఇక ఇతనుతెచ్చే సంబంధాన్నిగురించి మాట్లాడగూడదనిపించింది కాని ఆయినమాటల్లో ఏముందోగాని ఎప్పటిప్పుడే వివాహ ఆశ-దీనికి నాఆతురతతో డైంటేమో!

స్త్రీ పురుషులు అన్యోన్యాలంబనతో బ్రతికేమార్గం ఎంతమధురమైందో అది ఎంతఅవసరమో- సంఘంలోవున్న నాకుకనువిప్పుకలిగినట్లయింది- అప్పటినుంచి నాకుకావలసిన స్త్రీనిగురించి యోచిస్తున్నాను అనేక కలలుగన్నాను అమ్మనాన్న నాఅనుమతిలోనే కోడలును తెచ్చుకునే ఆతురతతోఉన్నారు కొంతకాలం గడ్డ నేనుమరచిపోయా అవర్ణాల్లోను చేకాలోయాకొతను తిలకించాను- కాని స్త్రీలుకూడా వారికికావలసిన పురుషులగురించి కలలుగంటారనే విశాలత్వం నాకు లేకపోయింది ఇదేభావం సంఘములో ఎక్కువమందికి ఉన్నట్లయితే గడికొక్కడినే స్వాగ్రహపురుడన్న కొదనిపించింది- నాకుకావలసిన స్త్రీనిగురించి శాస్త్రిగారితో వివరంగాచెప్పాను- కట్నంవిషయం ప్రస్తావనగానైనా తేకుండా ఉండాలనివాగ్దానం తల్లిదండ్రులనుంచి పొందాను, అటువంటివంకింపం నేటికి లభించిందని శాస్త్రిగారు వచ్చిన దగ్గరనుంచిచెప్పారు. పిల్లను చూచుకోవడమేతరువాయి అనినిశ్చయానికి వచ్చేటట్లుగా సంభాషణ ముగించాం.

ఈశాస్త్రి ఒక్కడితోవెళ్ళి పిల్లను చూచిరావడం నాకెంతగో ఉంది మా వాడ్ని ఒకడినికూడాగమ్మని గారగా ముగ్గురంప్రయాణంకాగూడదన్నారు అయితే శాస్త్రిగారి ముందు వెళ్ళమన్నాం మేము యిద్దరం తరువాత పైలుదేరి మరొక రైలుకి వెళ్ళాం కాలోయే మామగారు, శాస్త్రిగారు మమ్మల్ని స్టేషనులో కలుసుకున్నారు కార్లో అందరం ఇంటికెళ్ళాం రైలులో నా దుంపతెంచాడు మావాడు, ఇప్పుడు ముంగిలా కూర్చున్నాడు ఇంటికెళ్ళేవరకు ఒకటే ఆలోచనలు అవన్నీ పైటకు చెప్పబుద్ధి పుట్టటంలా శాస్త్రిగారు కాళ్ళు ఎన్నిసార్లు కడుక్కున్నారోగాని, మాకాబాధ లేకుండాపోయిందిటక్ చేసుకు పైలుదేరామయ్యే! పిల్లను చూడటానికి వచ్చేవాళ్ళకు కాళ్ళకు నీళ్ళిందుకిస్తారు? మేము యిద్దరం ఒకేచోట కూర్చున్నాం. శాస్త్రిగారు మా యింట్లో వున్నంత సేపు గా యిక్కడాలున్నారు మాశాకురుగా, గోడవక్కగా చేతి తయ్యారి సరిచూచి పరిచింది. అది ఎంతో బాగుందనిపించింది అదిమన దేశంలో కుటీర పరిశ్రమలలో తయారయ్యేంటుం దనుకున్నాను, మావాడి చూపు ఎక్కడో! ఎడం చేతితో చటుక్కున గిల్లాడు. లాగి ఒక్కటి పుచ్చుకుందామనిపించింది ఇంతలోనే లోపలనుంచి డోలా నుండరి వస్తుంది - ఒహెలా! అదా! వీడి తెలివితేటలు వీడు రావడము కుంచి పననిపించింది. శాస్త్రిగారు పెండ్లిగాడుకావరో ముందే చెప్పి వుండవచ్చు మా అత్తగారు నావంకే చూస్తుంది పిల్ల కళువు కుందని చెప్పారు. అంత సిగ్గెందుకబ్బా! నావంక అప్పుడప్పుడు చూడడేమిటి! నాలాగా ధైర్యంగా చూడడే? ఓహెలా!, ఆకన్నుల సోయగం అలా చూస్తేనగాని తెలియదేమో! 'ఏమబ్బాయ్ పిల్ల నచ్చిందా' అని శాస్త్రిగారు అప్పుడు అనకపోతే కాపీపు ఆగకూడదూ! అనిపించి, శాస్త్రిగారి వంక చూచాను 'వీణ వాయిస్తుంది అన్నారుగా? అన్నట్లు. మావాడు యీసారి గట్టిగా గిల్లాడు 'బలే ఖాన్సుకొట్టేశావురా' అన్నట్లు తల్లి వీణ పట్టుకురావడానికిగాబోలు లోనికి వెళ్ళబోతే కూతురు కంగారు పడినట్లు కనపడింది. 'అమ్మాయి తెచ్చుకుంటుందిలే నీవు రా' అని తండ్రి అనగానే కూతురు లోనికి వెళ్ళి స్వయంగా ప్రాణప్రదముగా వీణ తెచ్చుకుని కాపమీదఉంచింది దానిముందు కూర్చుని అదే తన సర్వస్వం అన్నట్లు తీగలు సరిజూసుకుంటుండగా, 'వీణ మరెవ్వరిని ముట్టుకోనివ్వదు: అదంటే దానికంత ప్రాణం' అని తండ్రి సమాధానపూర్వంగా అంటుంటే, చిరునవ్వుమోముతో తండ్రివంక చూచేటప్పటికి కన్నుల పొడవు, చెక్కిళ్ళ సొబటు, పెదెవుల లేత దనం కనపడగానే, నేను నా పెదాలు తడుపుకుని ఎవరికీ కనుపడకుండా గుటకవేశాను కాని మావాడు చూసుకుంటాడా, 'కొన్ని నన్ను మంచినీళ్ళు తెప్పించండి శాస్త్రిలుగారూ' అన్నాడు. నాకు బలే కోపం వచ్చింది వెనకవాళ్ళం వీడూను. ఇంతలోనే "మనసు స్వాధీనమైన" అని ఆమె గొంతుతో పాటు వీణ

## నేటి బంగారు ధరలు

గుమ్మడిబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(గల్లాడు రోడ్లు)
హైదరాబాద్, 9-2-1957

120 తేదీల తర్వాత ఇక్కడి

| | | |
|---|---|---|
| కొత్త బియ్యం | 56-0-0 | 57-0-0 |
| సాంబమసూరి | 58 0-0 | 58-8-0 |
| సాంబమసూరి | 63 0-0 | 64 0 0 |
| సాంబమసూరి | 60-0-0 | 63-0 0 |
| సాంబమసూరి | 70-0-0 | 78-0-0 |
| మాకులు | 40-0-0 | 43-0-0 |
| వరంగల్ సాంబా | 75-0-0 | 79 0-0 |
| వరంగల్ సాంబా | | 65 8 0 |
| కందులు పెద్దవి | 43-12-0 | 44-8-0 |
| కందులు చిన్నవి | 38-0-0 | 41-8-0 |
| మినుములు | 58-0-0 | 62-0-0 |
| పెసరలు | | 44 4-0 |
| శెనగలు | 34-0-0 | 42-8-0 |
| తెల్లజొన్నలు | 42-0-0 | 54-0-0 |
| పచ్చజొన్నలు | | 43-8-0 |
| మిరపకాయలు | 112-0-0 | 145 0-0 |
| పసుపు | 54-0-0 | 79-0-0 |
| పెసర్లు | | 48 0-0 |
| ఉల్లిగడ్డ కొత్తది | 18-0-0 | 26 0-0 |
| వుల్లిగడ్డ పాతది | | |
| చింతపండు కొత్తది | 32-0-0 | 45-0-0 |
| రుయ్యల నూనెలు | | 104-0-0 |
| వెల్లనువ్వులు | 103-0-0 | 120-0-0 |
| ఇలాతిలనూనె (నం 1.2) | | 57-8-0 |
| తోడసనగళ్ళు (నం 1.2) | | 91-0-0 |
| పెద్దకరంపత్తి | | 59-0-0 |
| చిన్నకరంపత్తి | 53-0-0 | 54-0-0 |
| కనకపత్తి | 52-0-0 | 58-0-0 |
| పెనరపత్తి | | 66-0-0 |
| మినుపపత్తి | 78-0-0 | 82-0-0 |
| అంకపిండి | | 50-0-0 |
| జొన్నపిండి | | 38 0-0 |
| నల్లగుడ | 42-0-0 | 44-0-0 |
| పులుసలు | | 29-12-0 |
| అనుపాలు | | 66-14-0 |

12 తేదీల తర్వాత

| | | |
|---|---|---|
| అల్లం | 4-0-0 | 4-8-0 |
| వెల్లిగడ్డ | 6-0-0 | 8-8-0 |
| పల్కీనూనె | | |
| ఆలుగడ్డ | 3-4-0 | 3-8-0 |

40 తేదీల తర్వాత

| | | |
|---|---|---|
| నాణ్యం | 120-0-0 | 130-0-0 |

# కమ్యూనిస్టుల కల్లబొల్లి వగ్గావలను నమ్మవద్దు

## తెలంగాణాలో రెండు రోజుల పర్యటనందు శ్రీ ధేబర్‌కు ఘన స్వాగతం

ఖమ్మం, ఫిబ్రవరి 8

"కమ్యూనిస్టులు దౌర్జన్యం పల్లకమ్మపార్టీని దేశంలో నిలబెట్టుటకు ప్రయత్నం చేయుట ఇంతవరకు కొనసాగిస్తూనే యున్నారు. వీరు గత పదిహేను సంవత్సరాలుగా అమాయక ప్రజలపైన కుతంత్రాలు ఉపయోగించటం, హత్యలు, గృహ దహనాలు మున్నగు దౌర్జన్యకర చర్యలు చేయటమువల్ల ప్రజలు విసుగెత్తినారు. వీరు కుతంత్రాలు చూపినా, కత్తులు చూపినా అమాయకులగు, నిరాయుధులగు ప్రజలేగాని మరి విఇతరులు కాదు. తెలంగాణలో ఇదివరకు లక్షలమంది వీరిచే దండబడినారని, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ గారు గత రాత్రి 9 గంటలకు ఖమ్మం మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచూ అన్నారు. శ్రీ ధేబర్ గారు వరంగల్లునుండి నిన్న బయలుదేరి ద్రోవ పొడవునా పాలుగల బహిరంగ సభలలో ప్రసంగిస్తూ మరోజు సాయంత్రము 8 గంటలకు ఖమ్మం చేరుకొన్నారు. వారి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యమ్. కిషన్ రావు, రాష్ట్రమంత్రులు మోరి యాగారులు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రుకుంటి నర్సింహారావు రావు గారు ఇంకా తదితర ముఖ్య కార్యకర్తలు వారికి ఘన స్వాగతమిచ్చారు.

తర్వాత బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ ధేబర్ ఇలా అన్నారు. లూటీలు, గృహదహనాలు, మొదలగు దౌర్జన్య చర్యలను మనం చూచినాము. కమ్యూనిజం అంటే, ఇండియాలో దాని స్వరూపమేమిటో మనం అనుకూడా చూచినాము. కమ్యూనిజం పేరుతో వారు మనవద్దకు వచ్చి తగాదాలు పెట్టి చూస్తున్నారు. అది వారికి సహజమైన అలవాటుగా మారింది.

"దేశం ప్రమాదంలోగల ప్రతి పౌరుడు ఈవాడు భారత జాతీయతను పాటించుకొంటే వీరు ఇతర దేశాలవారి అదుపుజాడులో నడవటం అలవాటైపోయింది. కమ్యూనిస్టులు పబ్లిక్ పేరు మొన్నటివారకు చెప్పి నిన్న-నేడు వారు అతనిని బూర్జువా అని అనటంలో అర్థమేమిటో మీరే గ్రహించండి. కమ్యూనిస్టులు తమకుకావాలి పాలసీలను ఆచరణలో పెట్టి ఇతరదేశాల పాలసీలను ఆచరణలో పెట్టుట చాలా హీనమైన విషయం. భారత ప్రభుత్వం, ప్రజలు వీరి దర్శనట్లు వినుగుపెంచటమేకాక వీరిని దూరంగా చేయవలసిన దేశమును కలిగియున్నది. కాంగ్రెస్ రాజ్యానికి వచ్చినతర్వాత, సాంఘికాభివృద్ధి పథకాలు, పరిశ్రమ వికాస కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలలు మొదలగు ఎన్నో ప్రజా పనులను మనము చేసినాము. కాని కమ్యూనిస్టు పార్టీ ఇండియా కాని, లేక రాష్ట్ర సంఘాలకాని ఏంటని చేసిందో? తెల్పమని సూటిప్రశ్న చేసినారు.

ప్రతిపక్ష కాంగ్రెసును- ప్రభుత్వాన్ని తిట్టటయే వారి పనిగా పెట్టుకొన్నారు గాని- ప్రజలయొక్క జీవితాభివృద్ధికై ఏ పని చేయలేకపోయినారు. వారు మొదట ఇండియాకు స్వతంత్రమే రాకూడదని అన్నారు. తర్వాత స్వతంత్రమొచ్చినదని అన్నవారుకూడా వారే.

తర్వాత వారు అచ్చట నుండి వర్ధన్నపేట వచ్చినారు. అక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ ధేబర్ దేశ సౌభాగ్యమును కాంక్షించే ఒక కాంగ్రెసేకాని మరి విఇతర రాజకీయ పక్షాలు కావని, అవి పట్టిపీటలు పెట్టుటయేకాని పని మాత్రం చేయలేవని అన్నారు.

అశ్వాయపాలెంలో జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ధేబర్ ఇలా అన్నారు. లూటీలు, గృహదహనాలు, మొదలగు దౌర్జన్య చర్యలను మనం చూచినాము. కమ్యూనిజం అంటే, ఇండియాలో దాని స్వరూపమేమిటో మనం అనుకూడా చూచినాము. కమ్యూనిజం పేరుతో వారు మనవద్దకు వచ్చి తగాదాలు పెట్టి చూస్తున్నారు. అది వారికి సహజమైన అలవాటుగా మారింది.

"దేశం ప్రమాదంలోగల ప్రతి పౌరుడు ఈవాడు భారత జాతీయతను పాటించుకొంటే వీరు ఇతర దేశాలవారి అదుపుజాడులో నడవటం అలవాటైపోయింది. కమ్యూనిస్టులు పబ్లిక్ పేరు మొన్నటివారకు చెప్పి నిన్న-నేడు వారు అతనిని బూర్జువా అని అనటంలో అర్థమేమిటో మీరే గ్రహించండి. కమ్యూనిస్టులు తమకుకావాలి పాలసీలను ఆచరణలో పెట్టి ఇతరదేశాల పాలసీలను ఆచరణలో పెట్టుట చాలా హీనమైన విషయం. భారత ప్రభుత్వం, ప్రజలు వీరి దర్శనట్లు వినుగుపెంచటమేకాక వీరిని దూరంగా చేయవలసిన దేశమును కలిగియున్నది. కాంగ్రెస్ రాజ్యానికి వచ్చినతర్వాత, సాంఘికాభివృద్ధి పథకాలు, పరిశ్రమ వికాస కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలలు మొదలగు ఎన్నో ప్రజా పనులను మనము చేసినాము. కాని కమ్యూనిస్టు పార్టీ ఇండియా కాని, లేక రాష్ట్ర సంఘాలకాని ఏంటని చేసిందో? తెల్పమని సూటిప్రశ్న చేసినారు.

ప్రతిపక్ష కాంగ్రెసును- ప్రభుత్వాన్ని తిట్టటయే వారి పనిగా పెట్టుకొన్నారు గాని- ప్రజలయొక్క జీవితాభివృద్ధికై ఏ పని చేయలేకపోయినారు. వారు మొదట ఇండియాకు స్వతంత్రమే రాకూడదని అన్నారు. తర్వాత స్వతంత్రమొచ్చినదని అన్నవారుకూడా వారే.

మొదటి పంచవర్ష ప్రణాళిక బాగా లేదన్నది వారే బాగా యున్నదని ఒప్పుకొన్నవారుకూడా వారే. నాకర్థంకాదు వారు తమ పాలసీలను ఎందుకు ఇట్లా అడుగడుగునా మార్చుకుంటూనో? ఒకవేళ రష్యా ఆదేశాను సారమా? కాదు రష్యానుండి, చైనా నుండి వచ్చిన కమ్యూనిస్టు నేతలు కృశ్చేవ్ చౌఎన్‌లైలుకూడా భారత ప్రభుత్వ కార్యక్రమాలు సరిగా యున్నవని మెచ్చుకున్నారే కాని విమర్శించలేదు.

ప్రజా సోషలిస్టుల గురించి మాట్లాడుతూ శ్రీ ధేబర్ గారు వారికి ఒక నిర్ణీతమైన కార్యక్రమం ఉంటూ లేదని కొంతమంది కాంగ్రెస్‌లో, కొంతమంది కమ్యూనిస్టులలో, మరి కొంతమంది వేరే ఇతర పక్షాలలో కలిసి ఉన్నారని వారికి నిర్ణీతమైన పాలసీ లేదన్నారు. కొంత మంది సోషలిస్టుపార్టీ నేతలు భూదాన యజ్ఞం రాజకీయాలమధ్య ఊగిసలాడుతూ యున్నారనికూడా వారువివరించారు.

ఢిల్లీలోఉన్న నాయకులకన్నా రాష్ట్రంలోఉన్న ప్రజా సోషలిస్టు నాయకుల దృక్పథాలు వేరువేరుగా యున్నవి. ఇందుకు కారణం భాషాపరాన్న విభజన సమయంలో బొంబాయి సోషలిస్టులు ప్రత్యేక మహారాష్ట్రం కావాలంటే ఢిల్లీ నాయకులు (పైలింగ్వల్) త్రిభాషా రాష్ట్రం కావాలన్నారు. అదే మాదిరిగా ఇంకుమించు అన్ని రాష్ట్రాల నాయకులుకూడా ఇదే అన్నారని శ్రీ ధేబర్ తెల్పినారు.

కొంతకాలం క్రితం బాడుకాంగ్రెస్‌లోనుండి తిరిగి ప్రజా సోషలిస్టులుగా మారినవారని చెప్పుతూ, వారిలో కూడా మళ్ళీ రెండు పార్టీలు అయినవని (సోషలిస్టు, ప్రజాసోషలిస్టు) అని అన్నారు.

చివరలో శ్రీ ధేబర్ గారు కాంగ్రెస్‌కే ఓటువిచ్చి దేశ సౌభాగ్యం కొరకై పాటు పడవలసిందిగా ప్రజలను కోరినారు.

శ్రీ వి. సత్యనారాయణరావు, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగారుకూడా ఉపన్యసించుచూ తెలుగులోకి అనువదించారు.

శ్రీ గెల్లా శేషరావు పట్టణ కాంగ్రెస్ కాలూరా కాంగ్రెస్ తరఫున సన్మానపత్రం కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పించారు.

శ్రీ ధేబర్ గారు తిరిగి వెళ్ళుచూ మరియొక బహిరంగసభ నందవరం గ్రామంలో ఏర్పాటుచేసిన దానిలోనుండి పాల్గొని నల్లగొండజిల్లా పర్యటనకై వెళ్లినారు.

## కాశ్మీర్‌పై భారత ప్రభుత్వ విధానం

జమ్మూ, కాశ్మీర్ మహాసభ సపోర్టు

జమ్మూ, ఫిబ్రవరి 9

జమ్మూ, కాశ్మీర్ జాతీయతకోసం సభ కార్యకర్తల భద్రతాసంఘం ఇటీవల చేసిన తీర్మానం కాశ్మీర్ వివాదంలోని ప్రధానాంశం "పాకిస్థాన్ జరిపిన దురాక్రమణను." విస్మరిస్తున్నదని పేర్కొంటున్నది.

కాశ్మీర్ వివాద సంబంధంగా భద్రతామండలిలో వి. కృష్ణమీనన్ అను పరించిన విధానాన్ని పరిశీలించి కమిటీ హృదయపూర్వకంగా ఆమోదించినది; భారత ప్రభుత్వాన్ని బలపరచినది.

## రైల్వే వాగన్ల నిర్మాణ పరిశ్రమ

సాలీనా 36 వేల వాగన్ల నిర్మాణానికి కృషి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

భారతదేశంలో రైల్వే వాగనుల నిర్మాణ పరిశ్రమను పెంపొందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయి. ఇప్పుడు సాలీనా ఇరవై వేలవాగనులు తయారవుతున్నాయి. ఈసంఖ్యను 36 వేలకు పెంచడానికి తలపెట్టబడింది. తొలి పంచవర్ష ప్రణాళిక తొలిసంవత్సరంలో అంటే 1951 52లో 3,700 వాగనులు భారతదేశంలో తయారైనాయి. భారతదేశంలోని వాగనుల నిర్మాణ పరిశ్రమ ఆసియాఖండంకే పెద్దది.

సాలీనా 36,000 వాగనుల నిర్మాణానికి భారతదేశంలోని 16 కొత్త సంస్థల సహాయం తీసుకోబడుతున్నది. ఈక్రొత్తసంస్థలు ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, సౌరాష్ట్ర, ఆంధ్రదేశములలో నెలకొల్పబడగలవు.

స్కెచ్:-

## అమృత మొలికింది

(4 వ పేజీ తరువాయి)

మాలు మొదట్లో నన్ను కొంత బాధపెట్టినప్పటికి, నన్నెలాగోనమాధాన పరచేది నారాణి. పడకగది నాకు కునే పూజామందిరమున్నది. నాకెప్పుడు ఏయవసరమో తెలుసుకుని మరీ సంతరించేది అలాంటప్పుడు ఆమె వీణ సాధనకంతరాయం కలుగనియకూడదనే నిశ్చయానికి వచ్చినా అప్పుడప్పుడూ బాధ కలుగుతూనే యుండేది వయస్సులో రంగు వలపులో పొంగు వారించేవారెవరను కునేవాడిని. కాని నన్నేదో అసంతృప్తి పీడిస్తున్నట్లు అనిపించేది. ఏమిటో తెలిసేదికాదు. ఆమె సంగీతాన్ని మెచ్చుకునేవాడిని. అలా మెచ్చుకోకపోతే ఆమె ఏమనుకుంటుందో! అనేగాని, సంగీతాన్ని అనుభవించి మెచ్చుకోలేకపోయేవాడిని. ఇది ఆమెకు తెలియకూడదు. మొదట్లో వీణ వాయించాలనిపించేది నేర్చుకుంటే నన్నేది నాకూ అంత పట్టుదలాలేదు. అప్పుడప్పుడూ 'సరిగమ'లు వాయించేవాడిని, కాలక్షేపం అయ్యేది. వీణంటే ఆమెకంత యిష్టమెందుకు? నాకునేర్పకూడదు! మీకు రాదండి అనకుండా మీకెందుకండీ? అనేది. నిజమే నాకు చేనికి? అనిపించేది. ఆమె వాయిస్తుంటే విని ఆనందించడం ప్రారంభమైనా, విన్నదాన్ని హృదయంలోకి పంపలేకపోతున్నందుకు కష్టంగాయుండేది. నాకు నన్నుసంగీతాన్ని విని రాగ సౌందర్యాన్ని, చూచి నన్ను సంతృప్తిపరచలేకపోతుందే! అనేచింతయుండేది- ఇదే ఆలోచనైనాను. ఒకరోజుసాయింత్రం నేను ఇంటికి వచ్చేవరికి పూజామందిరంలోనుండి వీణానాదం వినవచ్చుతోంది ఆరోజు కాస్త ఆలస్యముగా వచ్చాను- దీపాలు వెలిగించారు- నేవచ్చిన సంగతి తెలియనీయకుండా గదిలోకివెళ్ళి మంచంమీద పడుకుని - వింటున్నాను. రేడియో ప్రోగ్రాం కొద్దిరోజులుండుటచే యీ మధ్య సాధిక బాగాచేస్తుంది. తనలో తను లీనమై ఏదో రాగాలాపన చేస్తున్నది. ఇదివరకు ఎప్పుడూ నేనింత శ్రద్ధగా వినలేదు. నాకుసన్నంకాని రాగ సౌందర్యాన్ని చూడాలనే కుతూహలంతో పడిపోయింది. అలాగే కన్నులు మూసుకు పడుకున్నాను. హృదయకవాటం తెరుచుకు లోనికి ప్రవేశించడానికి నారాణి చేతిలోపలికి వీణానాద స్రవంతి - వెల్లువలై పారుతుంది. నా హృదయ కవాట గడియ కదలనే లేదు. మూగన్నుగా మగత వచ్చింది అలా ఎంతసేపు గడిచిందో చల్లనిచేయి నామీదపడగానే కనువిప్పి చూచాను- కుడిచేతిలో గ్లాసు, ఎడమచేయి నామీద నుండి లేవబోయింది, ఒక్కసారి చేతిని గట్టిగా పట్టుకుని లేచి కూర్చుని నాకు దగ్గరగా నారాణిని లాక్కున్నాను హృదయానికి హత్తుకున్నాను. ఆ అంటున్నమాటలు నాకు వినపడనే లేదు- ఆమె చేతిలో గ్లాసునుండి కాఫీ వొలికిపోయింది. 'కాఫీవొలికిపోయిందండి?' అంది కంగారుగా! చేతిలో గ్లాసు బల్లమీద పెట్టాను. మంచంమీద దగ్గరగా కూర్చోబెట్టుకుని, 'కాఫీకాదు రాణి అమృతమొలికింది' అన్నాను నావంక అదోకలా చూచింది- నిన్నింతవరకు మౌనం చేశాను రాణి అడేమిటండి అలా అంటారు? అందాశ్చర్యంగా. అవును మౌనం చేశాను, ముందు నాకు వీణ నేర్పుతానని వాగ్దానం చేయి తరువాత చెపుతానన్నాను- ఆమెకేమి అర్థంగానట్లు, అమాయకంగా చూసింది- నవేనని ఒప్పుకుంది- అయితే వినమన్నాను-

నాకింత వరకు కొద్దిగా వైనా రాగాలు తెలుసని నిన్ను భ్రమలో పెట్టాను. నిన్ను ముఖస్తుతి చేసి నాకు సంగీతం తెలుసనిపించుకున్నాను. నీతో చెప్పించి, కొన్ని రాగాల పేర్లు గుర్తుపెట్టుకుని, అట్టి నిన్నడిగి వాయింపించి ఆనందించినట్లు నటించి సంగీతం తెలుసన్నట్లు ప్రవర్తించాను. కాని నా బాధ నీకు అర్థం కానివ్వలా. నాకు నిజముగా సంగీతం విని ఆనందించే అదృష్టం గతంలో లేదు. ఎన్నాళ్ళనుంచో నా హృదయ కవాటాలను తెరవలేకపోయాను. ఈ రోజు కనువిప్పయింది. నిజాన్ని చెప్పి సంగీతం నేర్చుకుని, రాగసౌందర్యాన్ని నీలాగా అనుభవించి, ఆనందించదలచాను. అందుకే నీవేత గట్టిగా వాగ్దానం చేయించుకున్నాను ఈ రోజు నీవు వాయించే వీణాగానాన్ని మాటునుండి వినదలచాను. వచ్చి యిక్కడ పడుకుని వింటున్నాను, నీవు తలికించే వీణా నాదాన్ని అనుభవించడానికి నా శక్తికొలది ప్రయత్నంచేశాను కాని తోటాలాగే శబ్దసుకుమారములోని గానమాధుర్యాన్నేగాని, రాగ సౌందర్యంలోని కమనీయతను దవి చూడలేకపోయాను. అలాగే కనుమూశాను మరో లోకంనుంచి దిగి వస్తోంది. సుందరి చేతిలో ఏదో ఉంది దగ్గరగా వచ్చింది- వయ్యారంగా నిలబడింది. కన్నుల్లోకి చూచాను. మెలమెలలాడించింది దగ్గరగా జరిగాను కౌగిలిలోకి తీసుకున్నాను గ్లాసు నోటికందించబోయింది- అదేమన్నాను? అమృతమున్నది.- నోటి దగ్గరగా తీసుకొచ్చింది. పెదాలు ఆంటుకుపోయినవి. గ్లాసు అంచు పెదిమలు తాకింది అమిత శ్రేమజేసి నోరు తెరవబోయాను. పెదాలు విడివడలేదు పెదాలు ఒణికినై. ఆమె చేతిలోని గ్లాసు పైకి లేచింది. అమృతము క్రింద ఒలికిపోయింది. నా కౌగిలి నడలిండి. ఆమె నా వంక అదోకలా చూచింది. మెల్లగా మూరం నడచింది. అలా గాలిలో తేలిపోయింది. ముంగురులు అల్లల్లాడినవి చేలాంచలం గాలికి రెపరెపలాడింది. నేనలాగే కొయ్యబారి పోయాను. కాస్సేపటిలో మాయమైంది- నీ చెయ్యి తగలగానే మగత పోయింది- నాకు దూరమయ్యావనే ఆతురతతో నిన్ను నా హృదయానికి హత్తుకున్నాను. నిన్ను మోసం చేశానన్నానుగాని, నన్ను నేనే మోసం చేసుకున్నాను. నాకు వీణ వస్తుంది. తప్పకుండా వస్తుంది- నేర్పుతావుగదూ? ఆమె లేచింది. గ్లాసులో మిగిలిన పానీయముతో పెదాలు తడిపింది- చేయి పట్టుకు పూజామందిరంలోకి తీసుకెళ్ళింది వీణను కదిపింది. సప్తతంత్రులు ఝల్లుమన్నయి నా హృదయం ఉప్పొంగిపోయింది. 'సా'..... గురుపీఠం నుంచి సంగీతము ప్రారంభమైంది పసివాడినైపోయాను.

## ప్రజల కష్టాలు

(3 వ పేజీ తరువాయి)

గొంగడి తెచ్చుకుందామని పిలిచి లోకి జూసి తడుతూ దాని దగ్గరకు పోగానే ఎలుగుబంటి గట్టిగా గొల్లదాన్ని కౌగలించుకుంది కట్టుమీద పున్న తోటివారంతా "త్వరగా తిరిగిరావోయ్ అని కేకలేశారు కాని ప్రయోజనమేమిటి, దాని గొల్లవాడు ఎలుగుబంటి ఇనుప కౌగిలో యుండిపోయాడు అలాగే కమ్యూనిస్టులఇనుప కౌగిలిలో పి- ఎస్- పి కూడా ప్రజా విశ్వాసరహిత త్రిభాషాంలో కొట్టుకొని పోగలదు- మీరు ఈ జూటకపు వ్యవహారాన్ని చూచి మోసపోయి పెడదారి త్రొక్కితే రక్షించే వారెవరూ ఉండరని, అందుకనాను మీ పవిత్రమైన ఓటును కాంగ్రెసంటు అభ్యర్థి శ్రీ సాదతలీఖాన్ గారికి, అసెంబ్లీ అభ్యర్థి మనూర్ బేగ్ గార్లకు వేసి, ప్రజా స్వామ్యాన్ని రక్షించండని వీరిఅభ్యర్థులు ఓటర్లనుకోరారు-

## రాత్రి పాఠశాల స్థాపన

చిన్నగోవలి, ఫిబ్ర 9

ఇటీవల ఖమ్మం తాలూకా చిన గోవలి గ్రామంలో యువకులు సమాజశేవకులై ఆర్- రామలింగం, టి- శ్రీధర సాగరంగార్లను ఉపాధ్యాయులుగాను, కంద్రయ్య, సుబ్బారావు గార్లను అర్థవైజర్లుగాను రాత్రి పాఠశాలను స్థాపించినారు.


10 వ సంయుక్త వారము

ప్రేక్షకులు గుంపులు గుంపులుగా వచ్చుచున్నారు.

" తోడికోడళ్లు " తెలుగు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, సూర్యకాంతం, రేలంగి, కన్నాంబ, రంగారావు, జగ్గయ్య, రాజసులోచన,

దీపక్ మహాల్ హైద్రాబాద్. నేడు 2-0, 6-0, 9-30 Ko॥

ప్యారమౌంటు సికింద్రాబాద్ నేడు 2-30, 6-0, 9-30 Ko॥

రాజరాజేశ్వరి వరంగల్.

Cima) నవయుగ రిలీజ్.

10 వ వారము

దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి

" ఏక్- ఝులక్ "

తారాగణం: ప్రదీప్‌కుమార్, వైజయంతిమాల,

ప్రభాత్ హైద్రాబాద్.

నేడు సా॥ 3-30, 6-30, 9-30 Ko॥

(Cima) గిరి ఫిలిమ్స్ కార్పొరేషను రిలీజ్.

5 వ వారం

సెల్వకోటి పిక్చర్స్ " స్వయంప్రభ " వారి

(తెలుగు)

తారాగణం:- శ్రీరంజని- రాజసులోచన- పద్మలక్ష్మి- అమరనాథ్, ముక్కామల- సి. యస్. ఆర్- ఆర్. నాగేశ్వరరావు- సంగర- చలం- సీత- శివరావు-

మినర్వా సికింద్రాబాద్. & రహత్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: సా॥ 3-0, 6-0, 9-30 Ko॥

మరియు చౌదరి వరంగల్. ప్రభాత్ ఖమ్మంమెట్టా.

(Jima)

రేపనంయుక్త వారము

మహిళాలోకమునకు మార్గదర్శకురాలయిన పతివ్రత మహత్తర గాథ.

వరలక్ష్మి పిక్చర్స్ వారి

" సతీసావిత్రి "

తారాగణం: నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సూరిబాబు, సూర్యకాంతం

సాగర్ రాజేశ్వర్ మార్కండేయ

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 Ko॥

మరియు హనుమాన్ నాగేశ్వర్

రాయ్‌చూర్, కొత్తగూడెం

(Trupix) భమిడిపాటి విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

కొద్ది రోజులు మాత్రమే

సాహసోపేత ఘట్టములతో నిండిన అనమాన చిత్రము.

గురుదత్ లిమిటెడ్ సమర్పించు

" సి. ఐ. డి "

తా॥ దేవానంద్, షకీల్, వహీదారహమాన్ కానివాశర్

సంగీతం: ఓ. పి. నాయర్. దర్శకత్వం: రాజ్‌ఖోస్లా.

ప్యాలెస్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Ko॥

Trupix విజయా రిలీజ్.

స్పెషల్ డిపాజిట్ లాకర్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

హెడ్ఆఫీసు:- హైద్రాబాద.

మీ విలువగల ఆభరణములకు అత్యాధిక భద్రత, హాయిగూర్చు వాతావరణంలో వ్యవహార సౌకర్యములు చేకూర్చగలము.

వివరములకు సంప్రదించండి.

నేటి రాత్రి నేటి రాత్రి

మోతిలాల్ మరియు గీతాబాలి నటించిన ప్రథమ ఉత్తమ చిత్రము.

శ్రావ్యమైన సంగీతములో నిండిన వినోదచిత్రము.

హరిష్ ప్రొడక్షన్స్

" లాల్‌టిన్ "

తా॥ గీతాబాలి, మోతిలాల్, హరిష్, షమ్మి, ముక్రి.

దర్శకత్వం:- హరిష్.

సంగీతం:- హేమంత్ కుమార్.

జమ్‌బుద్ హైద్రాబాద్.

అజంతా సికింద్రాబాద్. నేడు 4 ఆటలు: మా॥ 12-0, 3-30, 6-30, 9-30

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

మెసర్స్:

# పూర్ణా పిక్చర్స్ లిమిటెడ్

సికింద్రాబాద్

సినిమా ప్రేక్షకులకు సంతోష పూర్వకముగా సమర్పించు మహోజ్వల చిత్రకానుకలు

ఫిబ్రవరి 15 తేదీ నుండి

మహత్తర విడుదల

భారతనారీలోకమును ఆనందింపజేయు అసమాన చిత్రము "సావిత్రిని ఉత్సాహము వినోదముగల సన్నివేశములతో మీరు చూచి యున్నారు. ఆమెను ఇప్పుడు రాధ్రసన్నివేశ ఘట్టములో చూడండి.

మోడరన్ థియేటర్స్

## "రాణీ-రంగమ్మ"

(తెలుగు)

తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజమ్, జెమినీగణేశన్, తంగవేలు,

సంగీతం.- దక్షిణామూర్తి.

కమల్ ప్యారడైజ్ మోహన్

గాంధీబాద్. సికింద్రాబాద్. నిజామాబాద్. వరంగల్ ???

మరియు ఆంధ్ర దేశమంతటను.

పూర్వము నుండి ఆకర్షకమైన మహత్తరగాథా చిత్రము రెండితెరపైకి తేబడుచున్నది.

కెంపరాజ్ వారు సమర్పించు.

## "నలదమయంతి"

(తెలుగు)

తా॥ భానుమతి, కెంపరాజ్, లేలంగి, నాగయ్య, ముక్కామల, తదితరులు,

మీ అభిమాన థియేటరు యందు విడుదలకై నిరీక్షించండి ???

జూబిలీహిట్స్ నిర్మాతలచే ప్రతి కుటుంబమునకు ఆస్వాదనరమయిన ఉత్తమచిత్రము సమర్పించబడుచున్నది

## "మంగయార్ తిలకం"

(తెలుగు, కామెంటరీలో)

## 'మా పడిప'

తా॥ పద్మిని, ఎమ్. ఎన్. రాజమ్, తంగవేలు, సారంగపాణి, శివాజీగణేశన్.

సంగీతం దక్షిణామూర్తి.

దర్శకత్వం ఎల్. వి. ప్రసాద్ (ఇలవేల్పు చిత్రదర్శకుడు)

త్వరలో విడుదల.

చిత్రా సికింద్రాబాద్

మహత్తర 4 వ సంయుక్త వారము

వేలాది ప్రజల ఆకర్షించిన మహోజ్వల చిత్రము ప్రతివారు తప్పక చూచి ఆనందించవలసినది.

భాస్కర్ ప్రొడక్షన్స్

## "రేపు నీదే!"

(తెలుగు)

తా॥ జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, జానకి, రాజసులోచన, కృష్ణకుమారి

ప్యారడైజ్ & కమల్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

మరియు లక్ష్మి టాకీస్ వరంగల్.

(Cin a) పూర్ణా విడుదల.


## రేడియో

### హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

సోమవారం, ఫిబ్రవరి 11

ఉ॥ 6-50 సుప్రభాత్(భ), 7-00 తె-బా, 7-15 కార్యక్రమ వివరణ నందుల శ్రీరామమూర్తి: గానము 7-45 క-బా, 8-00 అం-బా, 8-15 హిం-బా, 8-30 మధుసూదన్ భాగవతార్దూల్‌సింగ్: తబ్లా 9 00 ప్రసార సమాప్తి.

మ॥ 12 30సుగమ సంగీత్(ప-భ), 12 50 మ-బా, 1-00 సారంగి,వరోడ్ (భ), 1-10 సంగీతమంజరి (భ), 1-50 తె-బా, 2-00 ప్రసారసమాప్తి.

3 45 పాఠశాలలకు (హిందీ, ఉర్దూ) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 జేవన్ జుక్రూర్: గీత్, భజన్ 5-40స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటక సంగీతపాఠం 6 00పి-హెచ్-రామరాజు, బృందం: భక్తిసంగీతం 6-15 భార్దూల్‌సింగ్: తబ్లా (కాళీ-కీకాళీ) 6-30 గ్రామసీమ అమర కావ్యములు: విశాఖదత్తుని ముద్రా రాక్షసం ప్రసంగము గీతావళి: పి-హెచ్-రామరాజు,బృందం,వార్తలు, అభిప్రాయములు బజారు ధరలు, వాతావరణము 7-00 తె-బా, 7-15 గ్రామసీమ ప్రగతి నిమిత్త గీతావళి: పి- హెచ్- రామరాజు, బృందం 7-30 ప్రసంగము 7-45 నందుల శ్రీరామమూర్తి: గానము 8 15ఘజల్ 8 30 భార్దూల్‌సింగ్: సభా బాజ్ ఆజాబాతాళ్ 8-45 కమల్ రావ్ ధూమ్‌కర్: సూర్‌దాస్ భజన్ 9-00 అం-బా, 9-15ఉ-బా, 9-30 మధుసూదన్ భాగవత్, 10-30 ప్రసారసమాప్తి.

### విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 ఉషోదయం 6 35 ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (ఎ), ఎమ్- సి- సరళబాణి 7-00 తెలుగున వార్తలు 7-15 సంగీత శిక్షణ 7 30 టి-సి-హెచ్- కృష్ణమూర్తి: వయోలిన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు సంగీత మహాభారతము: ద్రోణ, కర్ణ పర్వములు ప్రసంగము ఖండ గానము 1-00 గానసుధ (భ), 1-30 గీతమంజరి(భ), 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 00 మీ॥ నిలయ విద్వాంసుడు 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2 40 మీ॥ నిలయ విద్వాంసుడు 2-50 ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు3-20ప్రసారసమాప్తి

సా॥ 5 30 ఎమ్ పద్మావతి 6 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేష లేఖిణి పాట నాదు,నేడు కర్నూలు ప్రసంగము చిలుకలు కొరికిన ఆధునిక గేయం చిరస్మరణీయుడు ముట్నూరి కృష్ణారావు ప్రసంగము వేమూరి శ్రీరాములు ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7 15 గ్రామస్థుల కార్యక్రమము పురందరదాస్ కీర్తనలు గోడ్డిగానం 7-30 ఎ- బి- ఆర్- వాద్య బృందము 7-54 అందరం ఒకటే, నైతిక సమర్థన ప్రసంగము 8-00 రాగరసం: పద్మావతి 8-30 టి-సి-హెచ్- కృష్ణమూర్తి, వయోలిన్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇంగ్లీషులో ప్రసంగం 9 30 వాద్యసంగీతం (భ), మున్నార్ నుండి కే- సావిత్రి అమ్మాళ్: గోటువాద్యం 9-45 పాపమర్మక్తి హరికథ ఆశ్చర్య అత్యాచారము భాగవతర్ 10-30 ప్రసార సమాప్తి.

### కరీంనగర్ జిల్లాను

ఫిబ్రవరి 14 నుండి 16 వరకు శ్రీ కె. వి- నరసింగరావుగారు పర్యటిస్తారు-


నేటి రాత్రి నేటి రాత్రి

అందరిచే పొగడబడినది. హర్షించబడినది.

వెంటనే మీ సీట్లను రిజర్వు చేసుకోండి.

ఆర్. చంద్రా వారి

## "బసంత్ బహార్"




తా॥ నిమ్మి, భారత్ భూషణ్, లీలాచిట్నీస్, చంద్రశేఖర్

దర్శకత్వం — రాజానవాతే. సంగీతం.- శంకర్ జైకిషన్

దిల్‌షాద్ లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 3 ఆటలు; సా॥ 3-30, 6-30, 9-30 గం.

కౌంటు బోర్డు కద్ద ఉ॥ 11-0 నుండి. 1-0 వరకు అడ్వాన్స్ బుకింగ్.

న్యూ సైదియాటాకీస్ తిరన్‌దాజ్

హైదరాబాద్. గుల్బర్గా.

రషీద్ మెహతా అండ్ కో విడుదల.

సోమవారము 11 నుండి గురువారము 14 వరకు సా॥ 2-30 గం॥

తగ్గింపు ధరలపై ప్రత్యేక మ్యాటినీలు.

## "ప్రతిజ్ఞ"

(తెలుగు)

తా॥ రాజనాల, సావిత్రి, గిరిజ, కాంతారావు, గుమ్మడి, నీన.

అశోక్ హైద్రాబాద్.

(Trupix) తదుపరి మార్పు: "మనోరమ" తెలుగు-


మహబూబునగరం తాలూకాలో కాంగ్రెసు ప్రచారము

న(వ- వి-)మహబూబాబాద్, ఫి॥ 9

దమిస్తాపురం, కొడూరుగ్రామాలు మహబూబాబాదునగరం నియోజక వర్గము లోనివి- యిట్టి గ్రామాలకు శ్రీయుతులు కె సిద్ధిలింగప్ప తాలూకా కాంగ్రెసు అధ్యక్షులకాను, అబ్దుల్ ఖయ్యూమ్ కాంగ్రెసు అభ్యర్థి, టి- కిషన్‌సింగ్ తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి మరియు తదితర కార్యకర్తలు కలసి వెళ్ళి బహిరంగ సభలద్వారా ప్రజలకు కాంగ్రెసు ఆశయాలు, కాంగ్రెసు ప్రభుత్వం చేసిన కృషిని వివరంగా చెప్పుచు, నిజంగా దేశసేవకు రకరకాల త్యాగములనుండి రక్షించ పురోగమించ చేస్తున్న కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరిచి, కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించుట మన విధ్యుక్త ధర్మమని ఉపన్యసించారు.

### గాంధీజీ రామనామ సప్తాహం

ఖమ్మంమెట్టు, ఫిబ్ర 9

రఘుపతి రాఘవ రాజారాం, పతిత పావన సీతారాం అనే పవిత్ర నామముల ఉచ్చారణద్వారా బాపూజీ దివ్య సందేశములను ప్రజల హృదయములలో ప్రతిస్వనింపజేసి ప్రజలను కార్యోన్ముఖులను చేయుటకును మరియు పూజ్య బాపూజీ ఆత్మ శాంతికిని, లోకకల్యాణమునకును, స్థానిక గాంధీజీ నామమాన సప్తాహ కమిటీవారి కక్షమున ఖమ్మంమెట్టు గాంధి చౌకనందు గాంధీజీ మంత్ర తమువర్ధ గాంధీవర్ధంతి సందర్భముగా 24-1-57 నుండి 31-1-57 ఉదయము గం. 6-15ల వరకు సప్తదివసములు రాత్రి-బుగళ్ళ విభాగాలుగా రఘుపతి రాఘవ రాజారాం, పతిత పావన సీతారాం భజన చేయబడినది. భజన పరులు, గాయకులు, కళాకారులు, బాలుర, బాలికలు, స్త్రీలు, పురుషులు, వేలాది జనులు జాగ్రత్త సర్వి ఘనముగా రామనామము భజన చేసిరి. ఖమ్మంమెట్టు పట్టణమంతయు రామనామము ప్రాకిపోయినది. రామనామ, సప్తాహములు దేశమెల్లెడల జరుగుచో ప్రజలలో విశేషము కలుగును. ఈ ఏడు రోజులును ఉదయము సాయంత్రం వేదపారాయణము, గీతాపారాయణము, సూత్రయజ్ఞము, తీర్థ ప్రసాదములు జరిగినవి: 31 1 57 ఉదయవేళ గాంధి విగ్రహమునకు పూజలుచేసి హారతులిచ్చి ప్రార్థనలు చేయబడినవి-

సాయంత్రం భజనపరులకు, గాయకులకు, కళాకారులకు అల్పాహారము విందు జరిగినది- సాయంత్రం స్థానిక పత్రిక సంఘాధ్యక్షులు శ్రీ సుగ్గల అక్షయ లింగంపంతుగారి అధ్యక్షతన కొత్త బహిరంగసభ జరిగినది-

### రంగులకార్ ఖానాకు ప్రారంభోత్సవం

మూలుగు, ఫిబ్రవరి 9

మూలుగు చేనేత సహకార సంఘ భవన ఆవరణలో 6-2-57 రోజున ఉదయం 10 గంటలకు శ్రీనల్లాపల్లి భద్రరథం ఆర్గనైజరు జోనల్ సెంటర్ కేంద్ర చేనేత సహకార సంఘము వరంగల్‌గారిచే డైహార్డ్ (రంగులకార్ ఖానా) ప్రారంభోత్సవము చేయబడినది. తదనంతరము శ్రీ భూమయ్య ఫైయర్ తదితరులు డైహార్డ్‌ను సందర్శించిరి-


సుదీనదర్‌బార్ అగర్‌బత్తి

రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది



టెలిగ్రామ్స్: బొంబాయి, విజిపూర్. హైదరాబాద్, గూడ్సు ట్రాన్స్

టెలిఫోన్: బొంబాయి. 27719. సికింద్రాబాద్. 6367. హైదరాబాద్. 4839. గుల్బర్గా. 50.



సురక్షితముగా వెంటనే రవాణా చేయుటకు

బొంబాయి, హైద్రాబాద్ & బారంగాబాద్- జాలా

మోటార్ సర్వీస్

(జనరల్ ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్లు)

కార్యాలయము. C/o హరిభాయ్ & కంపెనీ. 99. ఇ. మహమ్మదలీరోడ్. బొంబాయి- 3.

గిడ్డింగ్. 109, (ఫస్ట్) భండారి రోడ్. బొంబాయి.3

## ది బొంబాయి- హైద్రాబాద్ ట్రాన్స్ పోర్టు సర్వీస్

3-2-116, జనరల్‌బజార్. సికింద్రాబాద్

5 3-1007, కోఠిగిడ్డింగ్స్. నిజాంపహిరోడ్. హైదరాబాద్-(భ)

బొంబాయి-కర్నాటక్- ఆంధ్ర & మహారాష్ట్రల మధ్యన రెగ్యులర్ సర్వీస్.

R, P.

వాహినీ ప్రొడక్షన్స్ చిహ్నమును జ్ఞాపకముంచుకోండి

శ్రావ్యమైన సంగీతము, మనోహర నృత్యములతో నిండిన మహోజ్వల సాంఘిక తెలుగు చిత్రము తెరవెకి తేబడుచున్నది.

వాహినీ వారి

(తెలుగు చిత్రం)

నిర్మాతలు: పొన్నలూరి బ్రదర్స్. సంగీతం: ఘంటసాల.

త్వరలో విడుదల.

ప్యాలెస్ టాకీస్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్. ??? వరంగల్.

పూర్ణాపిక్చర్స్ ప్రైవేటు లిమిటెడ్ సికింద్రాబాద్ విడుదల. (Trupix)

10 వ సంయుక్త వారము.

రూపకమల్ చిత్రా వారి

## "బేగుమ్మా"

తారాగణం - కిశోర్‌కుమార్, షకీల్, మబారక్.

రాయల్ & చిత్రా

హైద్రాబాద్. సికింద్రాబాద్

నేడు 3-30, 6-30, 9-30 గం॥

శ్రీ సి. కాళ్ళాకేవన్ లిమిటెడ్.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

భారతదేశచలనచిత్రపు చరిత్రలో ప్రథమపర్యాయము లిస్ అండ్ లిస్ అను ఇద్దరు ఈస్టిండియన్ డాన్సర్ల గేవాలకులో డాన్సు సీక్వెన్సులు.

న్యూ ఓరియంటల్ పిక్చర్స్

## "యహూదీకి- లడకి"

తా॥ మధుబాల, ప్రదీప్, స్మృతిబిశ్వాస్, హీరాలాల్, సుందర్, హెలెన్.

దర్శకత్వం:- ఎస్. డి. నారంగ్. సంగీతం:- హేమంత్ కుమార్.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

అగర్ పిక్చర్స్ విడుదల.

Trupix


Edited Printed Published by N. Narotham Reddy M.A. at the Golkonda Publications Ltd. Hyderabad Da